

RNI NO: APTEL/25/A4894

ఉషశ్రీ
USHASRI తెలుగు దినపత్రిక

RNI NO: APTEL/25/A4894
ఉషశ్రీ USHASRI తెలుగు దినపత్రిక
సమస్యలతో ఒంటరిగా పోరాడకండి.
సమాచారం - సహకారం -
పరిస్కారం ఒకే చోట సంప్రదించండి
9295003377

సంపుటి : 01 | సంచిక : 76 | విజయవాడ | ఎడిటర్ : ఇలిపిల్ల మోహన్ | బుధవారం 27 - 05 - 2026 | పేజీలు : 08 | వెల : రూ.2/-

Published From : Visakhapatnam Vijayawada Guntur Tirupati Kurnool Nellore Rajahmundry Kakinada Anantapur Kadapa Eluru Ongole Srikakulam Vizianagaram Machilipatnam Chittoor

అటు రైతులకు, ఇటు ప్రజలకు మేలు

అటు రైతులకు, ఇటు ప్రజలకు మేలు.. చంద్రబాబు ఐడియా అదిరిపోయింది

- 90 నియోజకవర్గాల్లో కొత్త రైతు బజార్ల ఏర్పాటు
- రైతు బజార్ల ఆధునికీకరణకు ముఖ్యమంత్రి సూచనలు
- ఫార్మ్ టు హోమ్ విధానానికి ప్రభుత్వం ప్రాధాన్యం
- ప్రకృతి సేద్య ఉత్పత్తులకు ప్రత్యేక కౌంటర్లు
- రాయలసీమలో అరటికి కోల్డ్ స్టోరేజి సౌకర్యం
- రసాయన ఎరువుల వినియోగం తగ్గించాలని సూచన
- ఆక్వా రంగానికి విద్యుత్తు రాయితీలపై సమీక్ష
- మత్స్యకారులకు 200 మరపడవల పంపిణీ నిర్ణయం

ఆంధ్రప్రదేశ్, ఉష శ్రీ

చంద్రబాబునాయుడు వ్యవసాయ అనుబంధ రంగాలపై సమీక్ష నిర్వహించారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 లో భాగంగా ప్రాథమిక రంగంలోని 6 మిషన్ల పై సమీక్షలో ప్రధానంగా చర్చించారు. వ్యవసాయం, హార్టికల్చర్, ఆక్వా కల్చర్, మార్కెటింగ్, పశుసంవర్ధక శాఖ, తదితర రంగాలపై తీసుకోవాల్సిన నిర్ణయాలను సమీక్షించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు కొన్ని సూచనలు చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజలకు తక్కువ ధరకు కూరగాయలు అందించేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో కొత్తగా 90 నియోజకవర్గాల్లో రైతు బజార్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యవసాయ, అనుబంధశాఖలపై సమీక్ష చేశారు. ఇప్పటికే ఉన్న రైతుబజార్లను, కొత్త రైతుబజార్లను ఆధునికీకరించి, డిజి యాప్‌ను విస్తృతం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. ఫార్మ్ టు హోమ్ విధానంలో పంటల్ని నేరుగా వినియోగదారుల ఇళ్లకు చేర్చేలా చూడాలన్నారు. ప్రకృతి సేద్యం ద్వారా పండించిన ఉత్పత్తులకు రైతుబజార్లు, ప్రైవేటు మార్కెట్లలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. అరటికి రాయలసీమలో కోల్డ్‌స్టోరేజి సౌకర్యం కల్పించాలని సూచించారు. రసాయన ఎరువుల లభ్యతపై యుద్ధ ప్రభావం ఉందని గుర్తు చేశారు. అలాగే రైతులు రసాయన ఎరువుల వినియోగం తగ్గించి.. సూక్ష్మపోషకాల వాడకం పెంచాలని సూచించారు. యుద్ధ ప్రభావం రసాయన ఎరువుల లభ్యతపై పడే అవకాశం ఉందని.. రైతుల్ని ప్రకృతిసేద్యం దిశగా ప్రోత్సహించాలని సూచించారు. భూసార పరీక్షలు నిర్వహించి ఏ పంటకు అనువుగా ఉందో రైతుకు

మిగతాది 2 లో...

జగన్ కు నో ఛాన్స్..

- దివ్యాంగుల ఫిర్యాదుపై లోకేశ్ సీరియస్ సమీక్ష
- జగన్‌కు రాజకీయ అవకాశం ఇవ్వొద్దని వ్యూహం
- రిజర్వేషన్ల లోపాలపై అధికారులకు ప్రశ్నలు
- దివ్యాంగులకు అన్యాయం కాకుండా తక్షణ చర్యలు

ఆంధ్రప్రదేశ్, నఉష శ్రీ

ఏపీ రాజకీయాల్లో మాజీ సీఎం జగన్ ప్రభావం తగ్గించేందుకు మంత్రి లోకేశ్ పక్కాగా వ్యూహం రచిస్తున్నారా? మాజీ సీఎం జగన్ కు రాజకీయంగా ఎలాంటి అవకాశం ఇవ్వకూడదనే ఆలోచనతోనే మంత్రి పావులు కదుపుతున్నారా? అంటే అవును అన్న సమాధానమే వినిపిస్తోంది. ఇటీవల చోటుచేసుకున్న ఓ ఉదంతంపై విద్యాశాఖలో జరుగుతున్న చర్చను పరిశీలిస్తే, పాలన వ్యవహారాల్లో మంత్రి లోకేశ్ అత్యంత అప్రమత్తంగా ఉంటున్నారని అంటున్నారు. ప్రత్యర్థులకు ఏ మాత్రం అవకాశం ఇవ్వకూడదనే ఆలోచనతోనే యంత్రాంగానికి దిశానిర్దేశం చేస్తున్నారని వ్యాఖ్యానిస్తున్నారు.

అసలేం జరిగింది?

ఇటీవల రాష్ట్ర స్థాయి దివ్యాంగుల అసోసియేషన్ ప్రతినిధులు కొందరు మాజీ సీఎం వైఎస్ జగన్‌ను కలిశారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం యూనివర్సిటీల్లో ఉద్యోగాల భర్తీకి ఇచ్చిన నోటిఫికేషన్ లో తమ రిజర్వేషన్లు ఇవ్వకపోవడంపై ఫిర్యాదు చేశారు. దీనిపై జగన్ స్పందిస్తూ కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. తాను న్యాయం చేస్తానని భరోసా ఇచ్చారు. అయితే ఈ విషయంపై మంత్రి లోకేశ్ చాలా సీరియస్ గా రియాక్ట్ అయ్యారని అంటున్నారు. సాధారణంగా ఇలాంటి ఫిర్యాదులు వస్తే ఎవరైనా రాజకీయంగా ఎదురుదాడి చేస్తుంటారని అంటున్నారు. కానీ, లోకేష్ భిన్నంగా స్పందించారని చెబుతున్నారు. రాజకీయ విమర్శల కంటే ముందు, అసలు ఎక్కడ లోపం జరిగిందో తెలుసుకోవడానికే ప్రాధాన్యత ఇచ్చారని, తప్పు జరగడానికి కారణాలు ఏంటి? దానిని ఎలా సరిదిద్దాలనే అంశంపైనే ఎక్కువగా ఫోకస్ చేశారని అంటున్నారు.

మా తాత పేదల పక్షాన నిలబడ్డారు

- వైఎస్ కుటుంబంపై టీడీపీ దుష్ప్రచారం: షర్మిల
- రాజారెడ్డి సేవలను గుర్తు చేసిన షర్మిల
- వైఎస్ పాలన సంక్షేమానికి చిరునామా అన్న షర్మిల
- కూటమి వైఫల్యాలే విమర్శలకు కారణమని వ్యాఖ్య

ఆంధ్రప్రదేశ్, ఉష శ్రీ

వైఎస్ రాజారెడ్డి, దివంగత సీఎం వైఎస్ రాజశేఖర రెడ్డి గురించి టీడీపీ నేతలు తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేస్తున్న వేళ.. ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రంగా స్పందించారు. తన తండ్రి, తాత ఈ లోకంలో లేరని.. సంజాయిషీ ఇచ్చుకోలేని వారిపై టీడీపీ దుష్ప్రచారం చేస్తోందని ఆమె మండిపడ్డారు. తన తాత రాయలసీమలో జరిగిన అరాచకాలన ఎదురించారని.. తన తండ్రి వల్లే ఇప్పుడు కడప జిల్లాలో ఫ్యాక్షన్ లేకుండా పోయిందని

అపాయింట్మెంట్ కూడా ఇవ్వడం లేదు

- సుగాలి ప్రీతి కుటుంబం జగన్‌ను కలిసి ఆవేదన
- పవన్ కల్యాణ్ హామీలు నిలబెట్టలేదని విమర్శ
- పెన్షన్ నిలిపివేశారని కూటమి ప్రభుత్వంపై ఆరోపణ
- న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం

ఆంధ్రప్రదేశ్, ఉష శ్రీ

సంచలనం సృష్టించిన సుగాలి ప్రీతి కేసులో తమకు న్యాయం చేయాలంటూ ఆమె తల్లి సుగాలి పార్వతి, తండ్రి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని తాడేపల్లిలో కలిశారు. తమకు జరుగుతున్న అన్యాయాన్ని, ప్రస్తుత కూటమి ప్రభుత్వ హయాంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను వారు జగన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఎన్నికలకు ముందు ప్రచారం కోసం తమను వాడుకున్నారని, ఇప్పుడు కనీసం అపాయింట్మెంట్ కూడా ఇవ్వడం లేదని వాపోయారు. మాజీ సీఎం వైఎస్ జగన్‌తో భేటీ అనంతరం సుగాలి ప్రీతి తల్లి పార్వతి మీడియాతో మాట్లాడారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్నికల ముందు సుగాలి ప్రీతి కేసును పవన్ కల్యాణ్ రాజకీయంగా వాడుకున్నారని ఆరోపించారు. "మాకు న్యాయం చేస్తామని పెద్ద పెద్ద మాటలు చెప్పారు. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత మమ్మల్ని పూర్తిగా విస్మరించారు. తమ కుమార్తె కేసు విషయమై మాట్లాడేందుకు పవన్ కల్యాణ్ అపాయింట్‌మెంట్ కోరితే కనీసం సమయం కూడా ఇవ్వడం లేదు" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాన్ని ఇంతలా హింసించడం పవన్ కల్యాణ్‌కు సబబేనా? అని ఆమె నిలదీశారు. 2017-19 మధ్య కాలంలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే

అపాయింట్మెంట్ కూడా ఇవ్వడం

కేసు సాక్ష్యాలన్నీ తారుమారయ్యాయని, ఈ విషయాలన్నీ పవన్ కల్యాణ్‌కు తెలిసి కూడా ఎందుకు నాడు మాటిచ్చారని పార్వతి ప్రశ్నించారు. తమ కుమార్తెకు న్యాయం జరిగి, దోషులకు శిక్ష పడేవరకు తాము పోరాడుతూనే ఉంటామని ఆమె స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంపై కూడా ప్రీతి తల్లిదండ్రులు తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నామనే నెపంతో తమ కుటుంబానికి రావాల్సిన పెన్షన్‌ను కూడా స్థానిక అధికారులు నిలిపివేశారని వారు వైఎస్ జగన్ ఎదుట వాపోయారు. గతంలో తమకు కేటాయించిన ఇంటి స్థలంలో ఇల్లు నిర్మించుకునేందుకు సహాయం చేయాలని చంద్రబాబు ప్రభుత్వాన్ని పలుమార్లు వేడుకున్నా, తమ గోడును ఎవరూ పట్టించుకోవడం లేదని వారు కన్నీరు పెట్టుకున్నారు.

జగన్ కు నో ఛాన్స్..

అధికారులపై సీరియస్

ఈ సమస్యపై విద్యాశాఖ అధికారులతో అత్యవసరంగా సమీక్షించిన లోకేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారని అంటున్నారు. కూటమి ప్రభుత్వం ఇంత పారదర్శకంగా, నిబద్ధతతో పనిచేస్తున్నప్పుడు.. దివ్యాంగులు జగన్ దగ్గరకు వెళ్లి బాధపడాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది? ఎక్కడ పొరపాటు జరిగింది? ఎవరు తప్పు చేశారు? అని అధికారులను గట్టిగా నిలదీశారని చెబుతున్నారు. రాజకీయంగా ప్రత్యర్థులకు అవకాశం ఇవ్వడం పక్కన పెడితే ప్రజలకు న్యాయం సకాలంలో అందకపోవడానికి బాధ్యులెవరని ప్రశ్నించడమే విశేషంగా వ్యాఖ్యానిస్తున్నారు. వెంటనే ఆ లోపాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే నివేదిక సమర్పించాలని, దివ్యాంగులకు ఎలాంటి అన్యాయం జరగకుండా సమస్యను ఇప్పుడే పరిష్కరించాలని ఆదేశించారని చెబుతున్నారు.

అటు రైతులకు, ఇటు ప్రజలకు మేలు

చెప్పాలన్నారు. రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర అందేలా చూడాలన్నారు. 'రాష్ట్రంలో ఆక్వా విద్యుత్తు రాయితీకి రూ.1,100 కోట్లు.. కొత్తగా 12,680 కనెక్షన్లకు విద్యుత్తు రాయితీ.. అదనంగా రూ.188 కోట్లు. రాష్ట్రంలో ఆక్వా సాగయ్యే 4లక్షల ఎకరాల్ని జోన్ పరిధిలోకి తేవాలి. వ్యవసాయ విశ్వవిద్యాలయ ఆచార్యులు, విద్యార్థులు క్షేత్రస్థాయికి వెళ్లి అధ్యయనం చేసేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి. రైతు సాధికార సంస్థ ద్వారా కోత యంత్రాలు, పరికరాలు అందించేలా చూడాలి. ఫార్మర్ యాప్ ద్వారా డ్రోన్లు, వ్యవసాయ యంత్రాల్ని అద్దెకు ఇచ్చే విధానం అందుబాటులోకి తేవాలి. సాగునీటి ప్రాజెక్టులు, రహదారుల నిర్మాణం, గోదాములు, మౌలిక సౌకర్యాలు కల్పించాలి' అని చంద్రబాబు సూచించారు. 'రూ.240 కోట్లతో 200 మరపడవల్ని మత్స్యకారులకు అందించాలి. జులైలో మదనపల్లెలో ఏర్పాటుచేసే ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌కు శంకుస్థాపన చేయాలి. తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి సమీపంలో యాదవోలు దగ్గర కోకోసిటీ ఏర్పాటు. కడప జిల్లా పులివెందులలో సెంట్రల్ ఫుడ్‌టెస్టింగ్ ల్యాబొరేటరీకి సంబంధించి రూ.3 కోట్లను విడుదల చేసి పనులు ప్రారంభించాలి' అని ఆదేశించారు.

మా తాత పేదల పక్షాన నిలబడ్డారు

షర్మిల తెలిపారు. మా తాత వైఎస్ రాజారెడ్డిని చంపింది టీడీపీ కాదా? అంటూ ఇటీవల నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో జగన్ చేసిన వ్యాఖ్యలు ఏపీ రాజకీయాల్లో హీట్ పుట్టించాయి. తన తండ్రి మరణానికి కొద్ది రోజుల ముందు చంద్రబాబు మాట్లాడుతూ.. రాజశేఖర రెడ్డి అసెంబ్లీ ఎలా వస్తాడో చూస్తానని అన్నారని జగన్ ఆరోపించారు. వైఎస్సార్సీపీ అధినేత వ్యాఖ్యలకు టీడీపీ నుంచి గట్టిగానే కౌంటర్లు వస్తున్నాయి. రాజారెడ్డిది రక్త చరిత్ర అని.. రాజశేఖర రెడ్డి తన రాజకీయ ఎదుగుదల కోసం కుట్రలు పన్నారంటూ.. బీటెక్ రవి లాంటి టీడీపీ నేతలు ఆరోపణలు చేశారు. రాజశేఖర రెడ్డి ఎన్నికల్లో రిగ్గింగ్‌కు పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. టీడీపీ, వైసీపీ నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తోన్న తరుణంలో వైఎస్ రాజశేఖర రెడ్డి కుమార్తె, ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల కీలక వ్యాఖ్యలు చేశారు. తన తండ్రి వైఎస్ రాజశేఖర రెడ్డి, తాత రాజారెడ్డి ఈ లోకంలో లేరని.. సంజాయిషీ ఇచ్చుకోలేని వారి పట్ల టీడీపీ చేస్తున్న దుష్ప్రచారం వారి రాజకీయ అక్కసును బయటపెట్టిందని షర్మిల వ్యాఖ్యానించారు. రాజారెడ్డి, రాజశేఖర రెడ్డి నిజంగా అంత దుర్మార్గులైతే.. ఆనాడే టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు విచారణ జరపలేదు, ఎందుకు శిక్షించలేదు, మీకు చేతకాలేదా? అని షర్మిల ప్రశ్నించారు. కూటమి అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతోందని.. చెప్పుకోదగ్గ విజయాలు లేకపోవడం వల్లే కదా ఈ గోల అంతా అని ఆమె నిలదీశారు. తమ పాలన వైఫల్యాలను కప్పి పుచ్చుకోవడానికి చనిపోయిన వారిని లాగి టీడీపీ నీచ రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు. పగబట్టి తప్పుడు ప్రచారం చేసినంత మాత్రాన మీరు ఉత్తములు అయిపోరన్నారు. ఆకాశం మీద ఉమ్మేస్తే అది ఎక్కడ పడుతుందో రెండేళ్లుగా అధ్వాన్న పాలన చేస్తున్న అపర మేధావులు తెలుసుకోవాలంటూ చురకలు అంటించారు. తన తాత వైఎస్ రాజారెడ్డి సీమలో జరిగిన అరాచకాలను ఎదిరించి పేదల పక్షాన నిలబడ్డారన్న షర్మిల.. కడప ప్రజల కోసం 1973లోనే 70 పడకల ఆసుపత్రిని ఆయన కట్టించారన్నారు. పేదలు ఉన్నత చదువులు చదువుకోవడం కోసం కడప జిల్లాలో డిగ్రీ కాలేజీని, పాలిటెక్నిక్ కాలేజీని కట్టించారని గుర్తు చేశారు. ఆయన ఎంతో మంది పేదల జీవితాలను నిలబెట్టారని.. ఇలాంటి వ్యక్తి చరిత్రను వక్రీకరించి, తప్పుగా చిత్రీకరిస్తే రాయలసీమ ప్రజలు హర్షించరని షర్మిల హెచ్చరించారు. తన తండ్రి, దివంగత సీఎం వైఎస్ రాజశేఖర రెడ్డి సంక్షేమం, అభివృద్ధి అనే పదాలకు చిరునామా అని షర్మిల కొనియాడారు. పార్టీలకు అతీతంగా తన, పర బేధాలు లేకుండా ఆయన పాలించారన్నారు. ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, రుణమాఫీ, ఉచిత విద్యుత్ లాంటి ఫథకాలు వైఎస్‌కే సాధ్యమయ్యాయన్నారు. వైఎస్ రాజశేఖర రెడ్డి పోలవరం ప్రాజెక్టు పనులను ప్రారంభించి.. ఐదేళ్లలో 33 శాతం పూర్తి చేశారని.. ఆ తర్వాత రెండుసార్లు సీఎంగా ఉన్న చంద్రబాబుకి మిగతా పనులు పూర్తి చేయడం సాధ్యం కాలేదన్నారు. రుణమాఫీ చేతకాలేదు, మాట ఇచ్చిన నిరుద్యోగ భృతి ఇవ్వడం చేతకాలేదు.. మహిళలకు ప్రతి నెలా రూ.1500 ఇవ్వడం చేత కాలేదంటూ చంద్రబాబు నాయుడిపై ఆమె విమర్శలు గుప్పించారు. కుహనా మేధావులు ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా వైఎస్ రాజశేఖర రెడ్డి మహా నాయకుడు అన్న షర్మిల.. ఆయన లేడన్న వార్త విని 700 మంది గుండెలు పగిలాయన్నారు. తెలుగు రాష్ట్రాల్లోని ప్రతి ఇంటా పూజగదిలో మహానేతకు స్థానం దక్కిందన్నారు. ఎన్ని కుయుక్తులు పన్నినా జనం గుండెల్లో ఆయన స్థానాన్ని చెరపలేన్నారు. ప్రస్తుతం కడప జిల్లాలో ఫ్యాక్షన్ లేదనడానికి వైఎస్ కారణం అనేది జగమెరిగిన సత్యమన్నారు. అవగాహన రాహిత్యంతో వైఎస్ రాజశేఖర రెడ్డిని నిందించడం చంద్రబాబు టీమ్‌కు తగదని షర్మిల హితవు పలికారు.

గూడు కోల్పోయిన నిరుపేద దంపతులకు సహాయం అందించిన ఎరిక్షన్ బాబు

యర్రగొండపాలెం మే 26:- యర్రగొండపాలెం పట్టణంలోని కొలుకుల రోడ్డు నందు బొడ్డు అంజిరెడ్డి, మంగమ్మ దంపతులు నివాసముంటున్న రేకుల ఇళ్ళు నిన్న వచ్చిన గాలి వాన భీభాత్సానికి కూలిపోయింది. దీంతో సమాచారం అందుకున్న యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు కూలిపోయిన వారి ఇంటిని పరిశీలించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి అండగా ఉంటామని తక్షణ సాయంగా సరుకులు, 10 వేల రూపాయల నగదు అందజేశారు. ప్రభుత్వం తరపున ఇళ్ళు నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు , మండల టీడీపీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి , ఎంఆర్ఓ మంజునాథ్ రెడ్డి మరియు టీడీపీ నాయకులు పాల్గొన్నారు...

మార్కాపురం నూతన బిజెపి జిల్లా అధ్యక్షులు పివి కృష్ణారావు ని మర్యాదపూర్వకంగా కలిసిన విజయ్ కుమార్ చారి

మార్కాపురం/పామూరు మే 26 :- మార్కాపురం జిల్లా నూతన బిజెపి అధ్యక్షులు పివి కృష్ణారావు జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం కనిగిరి నియోజకవర్గం పామూరు మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా పామూరు మండల బిజెపి నాయకులు జిల్లా అధ్యక్షులు పీవీ కృష్ణారావు ని ఘనంగా స్వాగతం పలికారు. మండల బిజెపి కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి విచ్చేసిన జిల్లా అధ్యక్షులు పీవీ కృష్ణారావు ని బిజెపి ఓబీసీ మోర్చా ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షులు పివి కృష్ణారావు మాట్లాడుతూ మండలంలో బూత్ స్థాయి నుంచి పార్టీ విస్తరణకు కార్యకర్తల కృషి చేయాలని, రాబోయే స్థానిక ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిక్కూచి

పుల్లల చెరువు మే 26 మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పై చేసిన వ్యాఖ్యలను టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకులు బాణావత్ వెంకటేశ్వర్లు నాయక్ తీవ్రంగా ఖండించారు ఈ సందర్భంగా బాణావత్ వెంకటేశ్వర్లు నాయక్ మాట్లాడుతూ మాజీ సీఎం జగన్ మతిలేని మాటలు మాట్లాడుతున్నారని రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలు ఏ విధమైన పరిపాలన అభివృద్ధి జరిగిందో జగన్ చెప్పగలరా అని ప్రశ్నించారు, చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని హైదరాబాద్ నగర నిర్మాణంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాత్ర ఏ విధంగా ఉందో ఎంతమంది ఉపాధి ఉద్యోగ అవకాశాలు పొందారు జగన్ తెలుసుకోవాలని అన్నారు గత ఐదు సంవత్సరాలు వైసీపీ చేసింది రౌడీ రాజకీయాలు, హత్య రాజకీయాలని హత్య రాజకీయాల గురించి వైసిపి మాట్లాడటం జగన్మోహన్ రెడ్డి మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందని తెలిపినారు, కరోనా సమయంలో మాస్క్ అడిగి నందుకు డాక్టర్ సుధాకర్ ను పిచ్చి వారిని చేసి మరణ శాసనం రాశారు, మీరు గత 5 ఐదు సంవత్సరాల పాటు పరిపాలించిన సమయంలో మీ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించి వారి దగ్గర వివరణ తీసుకొని తర్వాత కూటమి ప్రభుత్వంను చంద్రబాబు రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అద్భుతమైన పరిపాలన ఈ రాష్ట్రంలో అందించబోతున్నారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లాంటి విజనరీ ఉన్న లీడర్ ను విమర్శించే స్థాయి జగన్ కు లేదని తెలిపినారు, నారా లోకేష్ ఐటీ మరియు విద్య శాఖ మంత్రి గా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో రకరకాల కంపెనీలు వచ్చి వారి వ్యాపారాలు ప్రారంభిస్తున్నారు, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఒక సంకల్పం తో ప్రయత్నాలు చేస్తున్నారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీ శాఖ ద్వారా ప్రతి గ్రామం గూడెం లలో సిమెంట్ రోడ్లు వేస్తున్నారు పట్టణాలలో మరియు గ్రామలలో నీటి కొరత లేకుండా ప్రజలకు ఇబ్బందులు లేకుండా పరిపాలన అందిస్తున్నారు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంను అభివృద్ధి లో పరుగులు పెట్టిస్తున్న చంద్రబాబు నాయుడును విమర్శించే పరిస్థితి నీకు లేదని రాజకీయ విజ్ఞత లేని జగన్ మోహన్ రెడ్డి మరియు వారి టీంలో ఉన్నా సభ్యులు తెలుసుకోవాలని టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకులు బాణావత్ వెంకటేశ్వర్లు నాయక్ అన్నారు.

పైవేటు ట్రావెల్స్ బస్సు బోల్తా.. 13 మందికి గాయాలు

ఆంధ్రప్రదేశ్ : అనంతపురం జిల్లా గుత్తి మండలం వన్నెదొడ్డి వద్ద 44వ జాతీయ రహదారిపై కేకే ట్రావెల్స్ ప్రైవేట్ బస్సు బోల్తా పడింది. హైదరాబాద్ నుండి అనంతపురం వెళ్తుండగా ఒక్కసారిగా టైరు పగిలి బస్సు అదుపుతప్పి రోడ్డు పక్కకు దూసుకెళ్లింది. ఈ ఘటనలో బస్సులోని 24 మంది ప్రయాణికులలో సుమారు 13 మందికి గాయాలయ్యాయి. మిగిలిన వారు సురక్షితంగా బయటపడ్డారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు

ప్రజల సంతృప్తి మేరకు పని చేయడమే అధికారుల లక్ష్యం- జిల్లా కలెక్టర్ విజయ సునీత..

మార్కాపురం మే 26 :- ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజల సంతృప్తి మేరకు పూర్తిస్థాయిలో పనిచేయడమే అధికారుల లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లో పెన్షన్స్, ఐ.వి.ఆర్.ఎస్ కాల్స్ పై జిల్లాలోని ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్ తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెన్షన్ పంపిణీలో నిర్లక్ష్యం వహించ కుండా జిల్లాను ముందు వరుసలో నిలిపేందుకు కృషి చేయాలన్నారు. కొన్ని ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి పెన్షన్ ఇవ్వడం లేదని ఇది మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. అదేవిధంగా లబ్ధిదా రులు ప్రతినెల కచ్చితంగా పెన్షన్ తీసుకునేలా అధికారులు చొరవ చూపాలన్నారు . ఐ.వీ.ఆర్.ఎస్ సర్వే లో సైతం కొంత వెనుకబాటు కనబడు తుందని దాన్ని సరి చేసుకో వాలన్నారు. ఐవిఆర్ఎస్ కాల్స్ పై ప్రజల్లో పూర్తిస్థాయి అవగాహన కల్పించా లని అధికారులను ఆదేశించారు. వచ్చే నెల రోజుల్లో ఈ రెండు అంశాల్లో పని తీరు మెరుగు పరచుకుని ముందు కు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, డీ.ఆర్ డీ.ఏ ఇన్ చార్జి పీడీ నీలకంఠారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మోదీ 12 ఏళ్ల సుపరిపాలనతో వికసిత భారత్ వైపు అప్రతిహత ప్రయాణం

మార్కాపురం మే 26 : భారత ప్రధానిగా శ్రీ నరేంద్ర మోదీ బాధ్యతలు చేపట్టి 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మోదీకి బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు. గత 12 ఏళ్లలో ప్రధాని మోదీ నాయకత్వం భారతదేశ దిశను పూర్తిగా మార్చి, దేశ అభివృద్ధి గమనాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్లిందని ఆయన పేర్కొన్నారు. సంక్షోభాల సమయంలోనూ మాట తప్పని నాయకత్వం, సవాళ్ల మధ్య వెనుకడుగు వేయని ధైర్యసాహసాలతో ప్రధాని మోదీ దేశాన్ని సుస్థిర అభివృద్ధి మార్గంలో నడిపించారని అన్నారు. మోదీ సుపరిపాలనలో దేశం సగర్వంగా "వికసిత భారత్" లక్ష్య దిశగా అప్రతిహతంగా ముందుకు సాగుతోందని తెలిపారు. 2014లో మొదటిసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించే నాటికి దేశం అవినీతి ఆరోపణలు, ఆర్థిక మందగమనం, విధాన స్థబ్దత వంటి అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని గుర్తు చేశారు. అయితే ఆ తర్వాతి దశాబ్ద కాలంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాత్మక సంస్కరణలు దేశ రూపురేఖలను మార్చేశాయని అన్నారు. ఈ సందర్భంగా మోదీ ప్రభుత్వ ప్రధాన విజయాలను ఆయన ప్రస్తావించారు. జీఎస్‌టీ అమలు ద్వారా "ఒకే దేశం -- ఒకే పన్ను" విధానం సాధ్యమై దేశ ఆర్థిక వ్యవస్థ మరింత సమగ్రత సాధించిందన్నారు. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (ణదీ) ద్వారా రూ.3.5 లక్షల కోట్ల అవినీతిని అరికట్టారని చెప్పారు. కార్పొరేట్ పన్ను సంస్కరణలు ప్రపంచ పెట్టుబడిదారుల నమ్మకాన్ని పెంచాయని తెలిపారు. డిజిటల్ రంగంలో భారత్ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొంటూ, యూపీఐ ప్రపంచంలోనే అతిపెద్ద రియల్ టైమ్ చెల్లింపు వ్యవస్థగా ఎదిగిందన్నారు. ఆధార్, డిజిటల్ ఇండియా కార్యక్రమాలు ప్రభుత్వ సేవల పంపిణీలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చాయని చెప్పారు. అలాగే 57.79 కోట్ల ముద్రా రుణాల ద్వారా ముఖ్యంగా మహిళా వ్యాపారవేత్తలకు పెద్ద ఎత్తున సాధికారత కల్పించారని వివరించారు. జాతీయ భద్రత విషయంలో కూడా మోదీ ప్రభుత్వం కఠిన వైఖరిని అవలంబించిందని, సర్జికల్ స్ట్రైక్స్, బాలాకోట్ వైమానిక దాడులు, ఆపరేషన్ సిందూర్ వంటి చర్యలు దేశ భద్రతా దృక్పథాన్ని మరింత బలపరిచాయని తెలిపారు. అంతర్జాతీయ వేదికలపై భారత్ ప్రభావం గణనీయంగా పెరిగిందని పేర్కొంటూ, జీ20 అధ్యక్ష బాధ్యతల నుంచి క్వాడ్ భాగస్వామ్యాల వరకు భారత్ కీలక స్వరంగా ఎదిగిందని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి అన్నారు. కాంగ్రెస్ పాలనలో వెనుకబాటుతనం, నిర్ణయాల్లో జాప్యంతో నిరాశలో ఉన్న దేశం.. 2014 తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ గారి సాహసోపేత నాయకత్వంలో వేగవంతమైన అభివృద్ధి దిశగా పయనిస్తోందని, ఈ సందర్భంగా "వికసిత భారత్" లక్ష్య సాధనలో దేశ ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

ఒంగోలు పార్లమెంటు నాయకుల తో ఏపీ రాష్ట్ర డిప్యూటీ సీఎం

రాజమండ్రి: రాజమండ్రిలో ఒంగోలు పార్లమెంటు నాయకులతో ఏపీ రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గారు భేటీ అయినారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన గిద్దలూరు నియోజకవర్గం జనసేన నేత, విద్యా సంస్థల అధినేత బెల్లంకొండ.సాయిబాబు, ఇంకా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను కలిసిన వారిలో గిద్దలూరు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు లంకా నరసింహారావు, కాల్వ బాల రంగయ్య ఉన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ నాయకులతో చర్చించారు. అందరూ ఐకమత్యంగా పార్టీ పటిష్ట కోసం కృషి చేయాలని తలిపారు. అన్ని కమిటీలను రద్దు చేస్తున్నాను అని త్వరలో తానే స్వయంగా కమిటీలను ఏర్పాటు చేస్తానని తీయజేశారని నాయకులు తెలిపారు.

ప్రకాశం జిల్లా జనసేన అధ్యక్షుడిగా బాలినేని..?

ప్రకాశం: ప్రకాశం జిల్లా జనసేన అధ్యక్షుడిగా మాజీమంత్రి జనసేన నాయకుడు బాలినేని శ్రీనివాసరెడ్డిని నియమిస్తారని జిల్లావ్యాప్తంగా జోరుగా ప్రచారం సాగుతుంది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రకాశం జిల్లా కార్యవర్గ కమిటీ సభ్యులను రద్దు చేస్తూ క్రమశిక్షణ ఉల్లంఘించిన నేతలను సస్పెండ్ చేశారు. ఇటీవల బాలినేని పై విమర్శలు గుప్పిస్తూ కొందరు జనసేన నాయకులు మీడియా సమావేశాలు నిర్వహించారు. ఐక్యతలోపించడంతో ఆగ్రహం చెందిన పవన్ సస్పెండ్ చేస్తూ నిర్ణయించారు. మళ్లీ కొత్త కమిటీలను అతి త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు.

వైభవంగా గ్రామ దేవత పండుగ.... తల్లిని దర్శించుకున్న సిరమ్మ

ఉష శ్రీ విజయనగరం మండల ప్రతినిధి : ఎస్. కోట,మే 26 : ఎస్. కోట నియోజకవర్గం లోని, ఎస్. కోట మండలంలోని కొలువై ఉన్న శ్రీ శ్రీ శ్రీ దారగంగమ్మ తల్లి గ్రామ దేవత పండుగ మహోత్సవం మంగళవారం అత్యంత భక్తిశ్రద్ధల నడుమ ప్రారంభమైంది. ఉత్సవాల్లో భాగంగా ఈరోజు సాయంత్రం జరగనున్న సంబరానికి ముందుగా,ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమార్తె, చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ అమ్మవారిని దర్శించు కున్నారు. గ్రామస్తులు, భక్తుల కోలాహలం మధ్య ఆలయానికి చేరుకున్న వీరు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తి గీతాలతో, అమ్మవారి నామస్మరణతో మారుమోగింది. శ్రీ శ్రీ శ్రీ దార గంగమ్మ తల్లి గ్రామ దేవత పండుగను కళ్లారా వీక్షించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా గ్రామ పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఎస్.కోట మండల పార్టీ ప్రెసిడెంట్ మోపడ కుమార్, మాజీ స్టేట్ కల్చరల్ స్పోక్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, ఎంపిటీసీ అప్పల సత్యం, గ్రామ కమిటీ సెక్రటరీ ప్రసాద్ గారులతో పాటు చిన్న శీను సోల్జర్స్ ఉపాధ్యక్షులు తోటవాసు, స్థానిక ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు,చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

పార్వతీపురం మండలంలో కేంద్ర బృందం పర్యటన

- మూడు గ్రామాల్లో క్షేత్రస్థాయి పరిశీలన.. ఓడిఎఫ్, విద్యుత్ డేటాపై ఆరా
- ఎం.ఆర్. నగరం, గంగాపురం, కోరి గ్రామాల్లో పర్యటన

పార్వతీపురం ఉష శ్రీ జ ఎస్ ఆర్ సిహెచ్ మూర్తి, మే 26: పార్వతీపురం మండలంలో జనగణన ప్రక్రియ అమలుపై సెన్సస్ ఉన్నతాధికారుల బృందం మంగళవారం క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించింది. గ్రామస్థాయిలో సేకరించిన డేటా, హెచ్.ఎల్.బి మ్యాప్‌లు, జనాభా అంచనాలు మరియు మౌలిక సదుపాయాల నమోదును అధికారులు సమగ్రంగా తనిఖీ చేశారు ఈ పర్యటనలో సెంట్రల్ అబ్సర్వర్, డిప్యూటీ రిజిస్ట్రార్ జనరల్ వి వి ఎల్ ఎన్ శర్మ,జాయింట్ డైరెక్టర్ (సెన్సస్), డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ కేసవ తో పాటు, పార్వతీపురం తహసీల్దార్ సి.హెచ్. సత్యనారాయణ పాల్గొన్నారు. అధికారుల బృందం పార్వతీపురం మండలంలోని ఎం.ఆర్. నగరం, గంగాపురం, కోరి గ్రామాల్లో పర్యటించి జనగణన కోసం రూపొందించిన హెచ్.ఎల్.బి మ్యాప్‌లను క్షుణ్ణంగా పరిశీలించింది. ఈ మ్యాప్‌లు క్షేత్రస్థాయిలో ఎంతవరకు సమర్థవంతంగా ఉపయోగపడుతున్నాయనే అంశాన్ని పరిశీలించారు. జనాభా అంచనాలు, డేటా వ్యత్యాసాల తనిఖీ, గ్రామాల్లో నమోదైన జనాభా వివరాలు అంచనాలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అనే విషయాన్ని అధికారులు పరిశీలించారు. నమోదైన డేటాలో ఎలాంటి వ్యత్యాసాలు ఉన్నాయో ఆరా తీశారు. మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యాలపై ఆరా కొన్ని గ్రామాల్లో మరుగుదొడ్ల (రాణఖీ) లభ్యత, విద్యుత్ సౌకర్యాల నమోదులో వ్యత్యాసాలు ఉన్నట్లు గుర్తించిన అధికారులు, అవి సాంకేతిక పొరపాట్లా లేక వాస్తవ పరిస్థితులేనా అనే కోణంలో క్షేత్రస్థాయిలో వివరాలు సేకరించారు. పర్యటన అనంతరం గ్రామస్థాయిలో నిర్వహించిన సెన్సస్ ఏర్పాట్లు, సిబ్బంది సమన్వయం మరియు డేటా సేకరణ విధానంపై ఉన్నతాధికారుల బృందం పూర్తి సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది.

గురుకులాల్లో చేరితే ఉజ్వల భవిష్యత్

పార్వతీపురం ఉష శ్రీ జ.ఎస్ ఆర్ సిహెచ్ మూర్తి, మే 26 : విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ సి యస్వంత్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం పార్వతీపురం మన్యం జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు ఇంచార్జ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ సి.యస్వంత్ కుమార్ రెడ్డి ఐటీడీఏ ఆధ్వర్యంలో పార్వతీపురంలోని గిరిమిత్ర హాల్‌లో ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల విద్యాసంస్థల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు సంబంధించిన కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ గారు మాట్లాడుతూ, గురుకుల విద్యాసంస్థలు గిరిజన విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే వేదికలుగా నిలుస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి, భోజనం, పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ వంటి అనేక సౌకర్యాలు అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. గురుకుల విద్యాసంస్థల్లో ప్రవేశానికి ఎంపికైన విద్యార్థులను అభినందించిన జాయింట్ కలెక్టర్ గారు, క్రమశిక్షణతో చదువుతూ తల్లిదండ్రులు మరియు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకునేలా ఇప్పటి నుంచే లక్ష్యంతో ముందుకు సాగాలని సూచించారు. అర్హతలు, మెరిట్, రిజర్వేషన్ నిబంధనలు మరియు అందుబాటులో ఉన్న కోర్సుల ఆధారంగా కౌన్సిలింగ్ నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, గురుకుల విద్యాసంస్థల ప్రతినిధులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

డ్రగ్స్, గంజాయి వంటి మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం

- మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల నివారణకు సమిష్టి కృషి...
- జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు చేపట్టాలి
- లైసెన్స్ లేని, మైనర్ లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులకు శిక్ష
- నిరంతర సీసీ కెమెరాల పర్యవేక్షణ తప్పనిసరి
- జిల్లా కలెక్టర్ డా:ఎన్. ప్రభాకర రెడ్డి

పార్వతీపురం ఉష శ్రీ ప్రతినిధి జిఎస్ఎల్ సిహెచ్ మూర్తి, మే 26: జిల్లాలో డ్రగ్స్, గంజాయి వంటి మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా స్థాయి మాదక ద్రవ్యాల నియంత్రణ కమిటి మరియు రోడ్డు సేఫ్టీ పై సమీక్షా సమావేశాన్ని జిల్లా అధికారులతో వర్చువల్ విధానంలో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మత్తు పదార్థాల నివారణకు విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించాలన్నారు. మాదక ద్రవ్యాల రవాణా నివారణకు పోలీసు, ఫారెస్ట్,ఎక్సైజ్ శాఖలతో జాయింటు ఆపరేషను నిర్వహించాలని తెలిపారు. బస్సులు,రైల్వే స్టేషన్ లలో డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు చేయాలని సూచించారు. మాదక ద్రవ్యాలు రవాణా, విక్రయం, సరఫరా చేసేవారికి శిక్షలు పడే విధంగా కట్టుదిట్టమైన ఆధారాలు సమకూర్చాలని ఆయన అన్నారు. పట్టణాలలో, గ్రామాల్లో జరిగే పండుగలు, వేడుకలు, జాతరల్లో గంజాయి, నాటు సారా వినియోగంపై విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులకు సూచించారు. అలాగే జిల్లాలోనే కాకుండా, ఇతర రాష్ట్రల నుండి వచ్చే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలని ట్రాన్స్పోర్ట్, పోలీస్ శాఖకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, గంజాయి, ఇతర మత్తు పదార్థాల చెడు ప్రభావాలను వివరించాలని ఆయన ఆదేశించారు. విద్యా సంస్థలు వద్ద కూడా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. పోలీసు శాఖ డ్రగ్స్, గంజాయి వినియోగంపై చేపట్టిన అవగాహనా కార్యక్రమాలు బాగున్నాయని కలెక్టర్ అభినందించారు. శాఖల వారీగా అవగాహన కార్యక్రమాలను ఫోటోలు, వీడియోలు తీయాలని సూచించారు. జిల్లాలో డ్రగ్స్, గంజాయి వినియోగిస్తున్న వారి వివరాలను సేకరించాలని డి-అడిక్షన్ సెంటర్ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. ప్రతీ గ్రామంలో నెలకు ఒకసారి మహిళా పోలీసులతో ర్యాలీ నిర్వహించాలని, విద్యా సంస్థలలో ఎట్టి పరిస్థితుల్లోనూ మాదక ద్రవ్యాల ప్రభావం పడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. విద్యా సంస్థల దగ్గరలో ఉన్న మద్యం దుకాణాలను తనిఖీలు నిర్వహించాలని, నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు జరిపే షాపులను మూసివేయించాలని అధికారులు కలెక్టర్ సూచించారు. అలాగే పియం రహస్యలో భాగంగా జిల్లాలోని ప్రతీ ఆసుపత్రి వివరాలు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు తక్షణమే ఆసుపత్రులు స్పందించి క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇతర రాష్ట్రాల నుండి వచ్చే వాహనాలకు పర్మిట్ తేదీ ముగిసిపోతే చలానాతో పాటు మళ్ళీ ఈ తప్పు చేయం అని హామీ పత్రం తీసుకోవాలని జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారులకు సూచించారు. అలాగే వాహన విక్రయదారులతో చర్చించి మైనర్లకు, లైసెన్స్ లేని వారికి వాహనాన్ని విక్రయిచనని సెల్ఫ్ డిక్లరేషన్ తీసుకోవాలన్నారు. ఓవర్ లోడింగ్ పై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. పోలీస్ సూపరింటెండెంట్ ఎస్.వి మాధవ రెడ్డి మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల నియంత్రణలో భాగంగా ప్రతీ బస్సు, లారీ, జీపు లాంటి ప్రతీ వాహనాన్ని తనిఖీ చేస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాలో జరిగే సభలు, సమావేశాలలో పాల్గొనే ప్రజలకు మాదక ద్రవ్యాల వినియోగం, దాని వల్ల జరిగే నష్టం వివరించి ప్రతీ ఒక్కరికీ అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. మహిళా పోలీస్ టీం సుమారు 345 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, 16 వేల మంది వరకు చైతన్యవంతుల్ని చేసారని అన్నారు. ఆర్పిఎఫ్, జిపిఎఫ్ ఫోర్స్ లతో ప్రతీ రైలులోని భోగీలను తనిఖీలు నిర్వహిస్తున్నామని వివరించారు. అలాగే ప్రతీ శనివారం అనుమానిత గృహాల్లో సోదాలు చేపడుతున్నట్టు ఎస్పి తెలిపారు. ఆపరేషన్ గరుడ లో భాగంగా ప్రతీ గ్రామంలోనూ వాహనాలు, కిరాణా దుకాణాలు, పాన్ షాప్స్ లలో తనిఖీలు చేస్తున్నామని చెప్పారు. జిల్లా మీదుగా మాధకద్రవ్యాల రవాణా జరుగకుండా అన్ని శాఖలు చర్యలు చేపట్టాలని తెలిపారు. మారుమూల అటవీ ప్రాంతాలలో సాగు చేయకుండా అటవీశాఖ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎవరైనా అనుమానస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా అన్ని శాఖల అధికారులు తాము చేపట్టిన కార్యక్రమాలపై కలెక్టర్ కు వివరించారు. ఈ కాన్ఫరెన్స్ లో డి-అడిక్షన్ సెంటర్, డ్రగ్స్, సాలూరు, పాలకొండ పురపాలక శాఖ, డిఆర్డిఏ, మెప్మా, పోలీస్ శాఖ, రవాణా శాఖ, మెడికల్, ఈగల్ టీం, ఆర్ ఉ బి, జిల్లా పంచాయతీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

మోదీ పెట్రో ధరల వాతలు ప్రజలు గమనించాలి

- రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ కు పట్టం కట్టాలి
- కూటమి పాలనలో కష్టాలు...కాంగ్రెస్ పాలనలో సుఖాలు
- నాలుగోసారి పెట్రోల్ డీజిల్ ధరలు పెంపుతో ప్రజలకు ధరల మోత
- తక్షణమే పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని కోరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

పార్వతీపురం ఉష శ్రీ జ.ఎస్ ఆర్ సిహెచ్ మూర్తి,మే26:- మోడీ ప్రభుత్వం వరుసగా పెంచుతున్న పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను ప్రజలు గమనించాలని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ డిసిసి జిల్లా అధ్యక్షులు వంగల దాలినాయుడు, ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ కోలా కిరణ్ కుమార్, ఓబీసీ చైర్మన్ సిరిసిపల్లి సాయి శ్రీనివాస్, గొట్టాపు రేణుక, పట్టణ మహిళా అధ్యక్షురాలు బసవ వసుంధర, మండల అధ్యక్షులు బంకురు ప్రకాష్ రావు, ఏవో గంట మోహన్ రావు తదితరులు పార్వతీపురంలో విలేకరులతో మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో కూటమి పాలన లో వరుసగా గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు పెంచుతూ పోతున్నారన్నారు. దీనివల్ల ప్రజలపై పడుతోందన్నారు. ఎప్పటికీ పెట్రో డీజిల్ ధరలు నాలుగోసారి పెంచడం జరిగిందన్నారు. దీనివల్ల రవాణా రంగంపై ప్రభావం చూపి అన్ని రకాలు వస్తువులు ధరలు పెరుగుతాయి అన్నారు. ఎప్పటికే నిచ్చారు సరుకులు ధరలు నింగి నంటాయన్నారు. సామాన్యుడి బతుకు కష్టంగా ఉందన్నారు. పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు వెంటనే రద్దు చేయాలన్నారు. మోడీ ప్రభుత్వం గతపది రోజుల్లో నాలుగు సార్లు పెట్రోల్ ,డీజిల్ ధరలను పెంచి ప్రజలు నడ్డి విరిచిందన్నారు. దీనివల్ల ప్రస్తుతం పార్వతీపురంలో పెట్రోల్ పై లీటరుకు 118.31 పైసలు, డీజిల్ పై 106. 89పైసలు ధర పలుకుతోందన్నారు. గత పది రోజుల్లో లీటర్ పెట్రోల్ , డీజిల్ నాలుగు సార్లు పెంచిందన్నారు. ఈ పెంపుదలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. చమురు సంస్థలు ఒత్తిడితో పెట్రోలు డీజిల్ ధరలను పెంచడానికి కేంద్రం సిద్ధమైనట్లు వస్తున్న వార్తలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయన్నారు . చమురు కొరతలేదని ధరలు పెరగవని ఎన్నికల ముందు చెప్పిన కేంద్రం నేడు వరుసగా పెంచడం ప్రజలను మోసగించడమే అన్నారు. ఒక్కసారిగా భారీగా ధరలు పెంచితే ప్రజల్లో వ్యతిరేకత వస్తుందని దసలవారీగా పెంచడం అంటే ప్రజలను వంచించడమే అన్నారు. ఇంధన ధరలు పెరుగుదలతో రవాణా ఖర్చులు అన్ని రకాల సరుకుల ధరలు మరింత పెరుగుతాయన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోలు డీజిల్ పై వేస్తున్న పన్నులను తగ్గించాలని, పెంచిన పెట్రోలు డీజిల్ ధరలు వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. స్వయం ఉపాధి పొందుతున్న ఆటో కార్మికులపై పెను భారం మోపడం దుర్మార్గమన్నారు. మోడీ కూటమి పాలనలో ప్రజలకు కష్టాలు తప్ప సుఖాలు లేవన్నారు. కాబట్టి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ కు పట్టం కట్టాలన్నారు. కాంగ్రెస్ పాలనలో దేశ ప్రజలు హాయిగా జీవిస్తానన్నారు. కూటమి పాలనలో కష్టాలు ఉండగా, కాంగ్రెస్ పాలనలో సుఖాలు ఉంటాయన్నారు. కాబట్టి ప్రజలు దేశంలో మోడీ, రాష్ట్రంలో కూటమి పాలన గూర్చి ఆలోచించాలన్నారు. ప్రభుత్వాలు పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు తక్షణమే తగ్గించాలని కోరారు.

జిల్లా ఎన్నికల అధికారినీకి పార్టీ బూత్ ఏజెంట్ల నియామక ఏత్రాలను అందజేసిన మాజీ ఎమ్మెల్యే శ్రీ అలజంగి జోగారావు

పార్వతిపురం ఉష శ్రీ జ ఎస్ ఆర్ సి హెచ్ మూర్తి మే 26 పార్వతిపురం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరుపున బూతు ఏజెంట్లను నియమిస్తూ వారి నియామక పత్రాలను జిల్లా ఎన్నికల అధికారికి స్థానిక మాజీ ఎమ్మెల్యే శ్రీ అలజంగి జోగారావు గారు స్వయానా అందచేయడం జరిగినది. త్వరలో జూన్ 15వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం కాబోయే ప్రత్యేక సవరణ ప్రక్రియ (ఞ×=) కార్యక్రమంలో భాగంగా బూత్ లెవెల్ ఏజెంట్లు పాత్ర క్రియాశీలకం కానున్న నేపథ్యంలో పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకునీ ఈ కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగింది అని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జోగారావు గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి పోల సత్యనారాయణ, పట్టణ పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, ఎంపీపీ ప్రతినిధి మజ్జి శేఖర్, రాష్ట్ర కార్యదర్శి దేవుపల్లి నాగరాజు, జిల్లా యూత్ కార్యదర్శి ఎస్ చంద్రరావు, సురేష్ తదితరులు వెంట పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం లో భయం తో బ్రతుకుతున్నారు

దేశంలో పెట్రోల్, డీజిల్ అత్యధిక రేట్లకు అమ్ముతున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ – జిల్లా వైస్సార్ పార్టీ పబ్లిసిటీ వింగ్ అధ్యక్షుడు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు

ఉష శ్రీ విజయనగరం మండల ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజల నెత్తిమీద పిడుగులా ధరల భారం పడుతుంది అని పెట్రోల్ డీజిల్ రేట్లు గత పది రోజుల్లో 4 సార్లు పెంచి పెట్రోల్ 117 రూపాయలుకి పెంచారు. డిజిల్. 103 రూపాయలు అని ఆటో సోదరులు, మోటారు కార్మికులు, సామాన్య మధ్యతరగతి ప్రజలు ఈ పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు అని వలిరెడ్డి శ్రీనివాసనాయుడు అన్నారు. అధికారం లోకి వస్తే పెట్రోల్, డీజిల్ రేట్లు తగ్గిస్తామన్న చంద్రబాబు నాయుడు గారు, లోకేష్ గారు వెంటనే పెట్రల్, డీజిల్ మీద విధించిన సెస్ రద్దు చేసి పెట్రోల్, డీజిల్ రేట్లు తగ్గించాలని లేదంటే ఎన్నికల ముందు మీరు స్టేజీ ల పై పెట్రోల్ రేట్స్ తగ్గిస్తామని ప్రజలకు చెప్పిన హామీ మీద ఎక్కడి కక్కడ ప్రజలు మీ మంత్రులను, ఎమ్మెల్యే లను, మిమ్మల్ని నిలదీస్తారని హేచ్చరించారు. పెరిగిన ధరలను అమెరికా ఇరాన్ యుద్ధం మీద తోసేస్తే ప్రజలు నమ్మడానికి అమాయకులు కాదన్నారు, మీ ప్రభుత్వం లో పెంచిన కరెంటు బిల్లులు చూస్తే ప్రజలు గుండెలు గుబిల్లు మంటున్నాయి అని, గ్యాస్ ధరలు కూడా పెంచారు అని ఇది నిజంగా మీ కూటమి నాయకులు అన్నట్టు మంచి ప్రభుత్వం అని ప్రజలు ఇప్పుడు ఇప్పుడే మీ మంచి తెలుసుకుంటున్నారు, అని వలిరెడ్డి శ్రీనివాసనాయుడు ఏద్దేవా చేసారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిత్యావసర ధరలు కూడా ఆకాశాన్ని అంటుతున్నాయి అని వంటనూనె జగన్ ప్రభుత్వం లో 110 రూపాయలు ఉంటే చంద్రబాబు గారు, లోకేష్ గారు భాధుడే బాధుడు అన్నారు, ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వం లో వంటనూనె 190 రూపాయలు దాటింది, పప్పులు, బియ్యం, ఇతర నిత్యావసర సరుకులు అన్ని కూడా జగన్ ప్రభుత్వం లో కన్నా 50 నుంచి 100 రూపాయలు కేజీ కి పెరిగాయి ఇప్పుడు మీరు ప్రజలని రేట్లు పెంచి బాదుతున్న బాధుడు ప్రజలు మర్చిపోరని ,ఈ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన ఈ 24 నెలల్లో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వానికి తప్పకుండ తగిన బుద్ధి చేపోయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు అని వలిరెడ్డి శ్రీనివాసనాయుడు హెచ్చరించారు, ఈ కార్యక్రమం లో జిల్లా పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, నియోజకవర్గం డిజిటల్ మేనేజర్ కర్రోతు ప్రసాద్, ఎంపీటీసీ కోరుకొండ దాలయ్య, మాజీ వార్డ్ మెంబర్ గవిడి కల్కిజీవన్, సోషల్ మీడియా ఇంచార్జి ప్రభాత్ కుమార్, శ్రీను, కృష్ణ, కూర్మ తదితరులు పాల్గొన్నారు

4 ఏళ్ళ బిఇడి కోర్సుకు పెరుగుతున్న ప్రాధాన్యత

భీమునిపట్నం, ఉష శ్రీ: ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలలో అధ్యాపక వృత్తిని స్వీకరించడానికి డిగ్రీ పూర్తిచేసి బిఇడి కోర్సు అభ్యసించడం, అలా పూర్తి చేసిన బిఎడ్ అర్హతతో అధ్యాపక వృత్తిలోకి ప్రవేశించడం అందరికి తెలిసిందే. ఐతే ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు 4 సంవత్సరాల బిఇడి కోర్సులో ప్రవేశం పొందడానికి వీలుగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 4సంవత్సరాల బిఇడి కోర్సులకు ప్రాధాన్యత పెరుగుతోంది. ప్రస్తుతం 2026-27 విద్యా సంవత్సరానికి గాను దేశవ్యాప్తంగా ఉన్న ప్రతిష్టాత్మక ఐఐటీలు, ఎనఐటీలు, ఆరఐఈలు మరియు ప్రభుత్వ కాలేజీలతో సహా మొత్తం 223 విద్యా సంస్థలలో దాదాపు 16950 సీట్లతో ఈ ప్రోగ్రామ్ అందుబాటులోకి వచ్చింది. దేశంలోని ప్రముఖ భారతదేశ జాతీయ విద్యా విధానం (ఎనఇపి-2020) లో భాగంగా పాఠశాల విద్యాలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తూ, సరికొత్త విద్యా ప్రమాణాలతో రూపకల్పన చేసిన ఈ 4 సంవత్సరాల డ్యూయల్- మేజర్ అండర్ గ్రాడ్యుయేట్ డిగ్రీ ఇంటిగ్రేటెడ్ టీచర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ (ఐటిఇపి) ను కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టింది. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన వెంటనే ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకోవాలనుకునే విద్యార్థుల కోసం ఉద్దేశించిన ఈ కోర్సు ద్వారా అటు సబ్జెక్టు నాలెడ్జ్, ఇటు పెడగాగి (బోధనా పద్ధతులు) రెండింటినీ కలిపి ఒకేసారి పూర్తి చేసే అవకాశం లభిస్తుంది. సాధారణంగా డిగ్రీ మరియు బిఎడ్ విడివిడిగా పూర్తి చేయడానికి 5 సంవత్సరాలు సమయం పడుతుండగా, ఈ సమగ్ర కోర్సు (ఐటిఇపి) ద్వారా విద్యార్థులకు ఒక సంవత్సరం అమల్యమైన సమయం ఆదా అవుతుంది. ఈ ప్రోగ్రామ్ క్రింద విద్యార్థులు తమ ఆసక్తిని బట్టి బిఏ, బీఇడి, మరియు బిఎస్సీ, బికామ్, బిఇడి కోర్సులను ఎంచుకోవచ్చు. ఐటీఈపి అనేది సమగ్రమైన నాలుగు సంవత్సరాల డిగ్రీ అని, ఇది క్రమశిక్షణా జ్ఞానాన్ని ప్రొఫెషనల్ టీచర్ శిక్షణతో సామాజిక శాస్త్రాలలో నైపుణ్యం సాధించడానికి వీలు కల్పిస్తుంది. 2026-27 విద్యా సంవత్సరం నుంచి అందించే కార్యక్రమాలు నాలుగేళ్ల ఇంటిగ్రేటెడ్ టీచర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్- బిఎస్సీ, బీఈడి ఇది కఠినమైన స్టెమ్ పాఠ్యాంశాలను ప్రొఫెషనల్ టీచర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌తో అనుసంధాస్తుంది. నాలుగు సంవత్సరాల బిఇడి కోర్సులో భాగంగా పాఠ్యాశాలలో తత్వశాస్త్రం, సామాజిక శాస్త్రం, మనస్తత్వ శాస్త్రం, బోధనా శాస్త్రం, విద్యా విధానం, పాఠశాల పర్యావరణ వ్యవస్థ, మల్యాంకనం వంటి ప్రాథమిక కోర్సులు ఉంటాయి. పర్యవేక్షణతో కూడిన ఇంటర్నషిప్‌లు, వాస్తవ ప్రపంచ తరగతి గది వెలుపల అనుభవపూర్వ అభ్యాసంపై బలమైన ప్రాధాన్యత ఉంటుంది. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా విద్యావేత్తలను సిద్ధం చేయడానికి హైదరాబాద్‌లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఈ విద్యా సంవత్సరం (2026-27) నుంచి గీతం స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్‌ను ప్రారంభిస్తున్నట్లు అడ్మిషన్ల డైరక్టర్ ఎమ్.జగదీష్ తెలిపారు. ఇది జాతీయ విద్యా విధానం 2020 దార్శినికతకు అనుగుణంగా ఉంటుందన్నారు. నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ తరపున నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఏ) నిర్వహించిన "నేషనల్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఎన్‌సిఇటి)-2026 జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన వారు గీతంలో ప్రవేశానికి ధరఖాస్తు చేసుకోవచ్చునని సూచించారు.

అవంతిలో రీసెర్చ్ మెథడాలజీ

ఆపర్చునిటీస్ ఫర్ అకడమిక్ ఎక్సలెన్స్ పైన సెమినార్

తగరపువలస, ఉష శ్రీ: అవంతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, తగరపువలసలో ఇన్‌స్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ఎంటర్‌ప్రెన్యూర్షిప్ డెవలప్‌మెంట్ సెల్ మరియు ఆర్ అండ్ డి సెల్ సంయుక్త ఆధ్వర్యంలో "రిసెర్చ్ మెథడాలజీ: అకాడమిక్ ఎక్సలెన్స్‌కు అవకాశాలు" అనే అంశంపై ఒక సదస్సును విజయవంతంగా నిర్వహించినారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ఇండియన్ మారిటైమ్ యూనివర్సిటీ, కోల్‌కతా డా. ఎస్.జై కుమార్, అసోసియేట్ ప్రొఫెసర్ మరియు అసోసియేట్ డీన్ పాల్గొన్నారు. సదస్సులో పరిశోధనా విధానాల ప్రాముఖ్యత, నాణ్యమైన పరిశోధనా పత్రాల ప్రచురణ, పేటెంట్లు, ఆవిష్కరణలు, ఫండెడ్ ప్రాజెక్టులు మరియు అభివృద్ధి చెందుతున్న పరిశోధనా అవకాశాల గురించి విశదీకరించారు. అలాగే ఎస్ సి ఐ, స్కోపస్ ఇండెక్స్డ్ జర్నల్స్‌లో పేపర్లు ప్రచురించే విధానం, రీసెర్చ్ ఎథిక్స్ మరియు ఇంటర్‌డిసిప్లినరీ రీసెర్చ్ పై విలువైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమం ద్వారా అధ్యాపకుల్లో పరిశోధన, ఆవిష్కరణలు మరియు అకాడమిక్ అభివృద్ధిపై అవగాహన పెరిగింది. అధ్యాపకులు తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు కళాశాల యాజమాన్యం అభినందించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డాక్టర్ బి. మురళీకృష్ణ, డైరెక్టర్స్ డా. ఏ. చంద్రశేఖర్, ఎస్. విశ్వ ప్రసాద్, కన్వినర్స్ డా. షరీఫ్, డా. జి. రాము వివిధ విభాగాధిపతులు మరియు అధ్యాపకులు హాజరయ్యారు.

పామూరులో గాలివాన బీభత్సం

ఉష శ్రీ:ఆర్ సి ఇంచార్జి కనిగిరి యాటా రాఘవేంద్ర. ఉరుములు మెరుపులతో పాటుభారీశబ్దాలతో పిడుగులతో కూడిన భారీ వర్షం ఉరుములు మెరుపులతో పాటు భారీ గాలులు పిడుగులతో మంగళవారం సాయంత్రం పామూరు మండలంలో భారీ వర్షం కురిసింది సాయంత్రం ఐదున్నర గంటల నుంచి ఏడున్నర గంటల వరకు విపరీతమైన శబ్దాలతో ఈదురుగాలులు వీయడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు దాదాపు రెండు గంటల పాటు విడవకుండా వర్షం కురిసిందిమండలలో విద్యుత్ సరఫరా నిలిపివేశారు నేటి నుండి జరగనున్న తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమానికి సంబంధించిన తోరణాలు ఫ్లెక్సీలు గాలుల దాటికి చెల్లాచెదురుగా పడిపోయాయి చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి ఇటీవల కాలంలో 45 డిగ్రీలకు పైగా ఎండ తీవ్రతతో తల్లడిల్లుతున్న ప్రజానీకం కురిసిన వర్షానికి కొంత ఉపశమనం పొందుతున్నారు పలు ప్రాంతాల్లో ఇళ్లపైకప్పులు రేకుల షెడ్లు గాలిదాటికి ఎగిరిపోయాయి

ఎం వి ఆర్ ట్రస్ట్ అధినేతను మర్యాదపూర్వకంగా కలిసిన పారిశ్రామిక, రాజకీయ ప్రముఖులు

అనకాపల్లి , మే 26, ఉష శ్రీ ప్రముఖ పారిశ్రామికవేత్త, బీజేపీ ముఖ్య నాయకులు మరియు ఎం వి ఆర్ ట్రస్ట్ అధినేత ముత్యాల వెంకటేశ్వర రావు(ఎం వి ఆర్) ను పట్టణంలోని వారి ప్రధాన కార్యాలయంలో మంగళవారం పలువురు రాజకీయ, పారిశ్రామిక మరియు మీడియా రంగానికి చెందిన ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ భేటీలో భాగంగా ప్రముఖ పారిశ్రామికవేత్త పార్థసారథి , స్టీల్ ప్లాంట్ ఐ ఎన్ టి యు సి నాయకులు ధర్మాల వ్యాస శర్మ, ఏఐబీఎఫ్ రాష్ట్ర సమన్వయకర్త వీసం నాగేశ్వరరావు , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చామర్తి శంకర్ లు ఎం వి ఆర్ ను కలిసి పుష్పగుచ్ఛం అందించి, ఘనంగా సత్కరించారు. అనకాపల్లి ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ సమావేశం అత్యంత ఆత్మీయ పూర్వక వాతావరణంలో సాగింది. ఈ సందర్భంగా ప్రాంతీయ పారిశ్రామిక ప్రగతి, ఉపాధి అవకాశాలు, మరియు సామాజిక సేవా కార్యక్రమాలపై పలు ఆసక్తికరమైన అంశాలు చర్చకు వచ్చాయి. ఎం వి ఆర్ ట్రస్ట్ ద్వారా నిరంతరం ప్రజలకు అందుతున్న సేవా కార్యక్రమాలను మరియు సమాజహితం కోసం ఎం వి ఆర్ పడుతున్న తపనను...విచ్చేసిన ప్రముఖులు ఈ సందర్భంగా అభినందించారు.రాజకీయ, పారిశ్రామిక రంగాల కలయికతో జరిగిన ఈ మర్యాదపూర్వక భేటీ స్థానికంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో పలువురు ముఖ్య అనుచరులు, ఎం వి ఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా

ముఖ్యమంత్రి సహాయ నిధి (సి ఎం ఆర్ ఎఫ్) చెక్కులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ గణబాబు

విశాఖపట్నం , మే 26, ఉష శ్రీ పశ్చిమ నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ ఆసుపత్రులలో వైద్యం చేయించుకుని, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరమని ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులు పి.జి.వి.ఆర్. నాయుడు (గణబాబు) పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని వివిధ వార్డులకు చెందిన నలుగురు (4) లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఈరోజు ఆయన తన కార్యాలయంలో లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ, నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా నిరంతరం శ్రమిస్తున్నామని తెలిపారు.

ఈరోజు జవీ=ఖీ చెక్కులు అందుకున్న లబ్ధిదారుల వివరాలు:

1. దకరపు సౌజన్య (గాజువాక డిపో)
- వార్డు నెంబర్: 59
- మంజూరైన మొత్తం: రూ. 40,287/-
2. దుల్లా అమ్మజన్మ (కరణ్తినగర్)
- వార్డు నెంబర్: 63
- మంజూరైన మొత్తం: రూ. 13,541/-
3. కోట్ల శోభన్ శ్రీనివాస్ (మల్కాపురం)
- వార్డు నెంబర్: 40
- మంజూరైన మొత్తం: రూ. 51,618/-
4. ఈశ్వరడు గుడ్లాటి (శ్రీహరిపురం)
- వార్డు నెంబర్: 58
- మంజూరైన మొత్తం: రూ. 3,53,450/-

ఆపత్కాలంలో తమకు ఆర్థిక సహాయం అందించి ఆదుకున్నందుకు లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి గారికి మరియు ప్రత్యేక చొరవ తీసుకుని చెక్కులు త్వరితగతిన మంజూరు చేయించిన ఎమ్మెల్యే గణబాబుకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

క్లస్టర్ ఇంచార్జ్ గంటా అప్పలకొండ నూకరాజు సమక్షంలో 'మహా నాడు'

భీమునిపట్నం, ఉష శ్రీ: తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 'మహానాడు' కార్యక్రమం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఆదేశానుసారం భీమిలి జోన్ 3వ డివిజన్ క్లస్టర్ ఇంచార్జ్ గంటా అప్పలకొండ నూకరాజు సమక్షంలో స్థానిక టీడీపీ కార్యాలయం బుధ, గురువారాలు నిర్వహించనున్నారు. బుధవారం 27 వ తేదీ ఉదయం 9 గం. లకు పార్టీ జెండా ఆవిష్కరణ, 9-30 ని. లకు పార్టీ వ్యవస్థాపకులు పద్మశ్రీ డా. నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించబడును. 10 గం. లకు పర్చువల్ గా ప్రారంభమయ్యే మహానాడు కార్యక్రమం రాష్ట్ర రాజధాని అమరావతి నుండి లైవ్ ప్రచారం స్క్రీన్ లపై టెలికాస్ట్, మధ్యాహ్నం 1 గం. నుండి 2 గం. ల వరకు భోజనం విరామం మరలా అమరావతి నుండి ముఖ్య నేతల ప్రచారం టెలికాస్ట్ చేయబడును. రెండవరోజు 28 వ తేదీ గురువారం ఉదయం 9 గం. లకు భీమిలి చిన్నబజార్ జంక్షన్లో ఉన్న ఎన్టీఆర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు, గంటస్థంభం వద్ద తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ, 10-15 ని. లకు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు, రొట్టెలు పంపిణీ చేయబడును. 10-45 ని. లకు ఎన్ టి ఆర్ జయంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు మిఠాయిలు పంపిణీ చేయబడును. ఉదయం 11 గం.లకు ఈ రెండేళ్ల కాలంలో 3వ వార్డుతో అనుబంధం ఉన్న నాయకులు, కార్యకర్తలు మరణించిన వారికి సంతాపం తెలియడం, అనంతరం పార్టీ సీనియర్ నాయకులకు చిరు సత్కారం చేయబడును. మధ్యాహ్నం భోజనం తర్వాత చంద్రబాబు నాయుడు మరియు నారా లోకేష్ బాబు ప్రసంగాలు స్క్రీన్ లపై టెలికాస్ట్ చేయబడును. ఈ కార్యక్రమాలలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని గంటా అప్పలకొండ, క్లస్టర్ ఇంచార్జ్, గంటా నూకరాజు, రాష్ట్ర మాజీ కార్యదర్శి, గొలగాని నరేంద్రకుమార్, 3వ డివిజన్, అధ్యక్షులు, కనకల అప్పలనాయుడు, ప్రధాన కార్యదర్శి కోరుతున్నారు.

ఆర్యవైశ్యులపై, టీజీ వెంకటేష్ పై అనుచిత వ్యాఖ్యలు అభ్యంతరకరం

ఉష శ్రీ తాడేపల్లి గూడెం ప్రతినిధి బాలు: ఆర్యవైశ్య జాతి గురించి ,ప్రముఖ పారిశ్రామికవేత్త , మాజీ మంత్రి టీజీ వెంకటేష్‌పై సామాజిక మాధ్యమాల్లో అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న ప్రభాకర్ రెడ్డి అలియాస్ పంచ్ ప్రభాకర్‌కు ఐవీఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కోనా శ్రీనివాసరావు తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీ చేశారు. ప్రభాకర్ వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విదేశాల్లో దాక్కుని మొరగడం తగదు: "ఎక్కడో అమెరికాలో కూర్చుని, సంస్కారం మరిచి వ్యంగ్యంగా మాట్లాడటం సరికాదు. నీ ఆటలు ఎంతో కాలం సాగవు. ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయి. "?కులాల మధ్య చిచ్చు పెట్టే రాజకీయం: "గతంలో కులాలు, మతాలను బట్టి పనులు ఉండేవి. కానీ నేడు అన్ని వర్గాల ప్రజలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఆర్యవైశ్యులు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అలాంటి వారిని స్వార్థ రాజకీయాల కోసం కులం పేరుతో కించపరచడం సబబు కాదు." మీసాలు లేని నువ్వు రోషపు మాటలు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉంది. "?దమ్ముంటే ఆంధ్రాకు రా: "నీకు అంతగా దమ్ము, ధైర్యం ఉంటే ఇతర దేశాల్లో దాక్కోవడం కాదు.. ఆంధ్రాకు వచ్చి ఇదే మాటలు మాట్లాడు. అప్పుడు నువ్వు మగాడివో కాదో ఇక్కడి ప్రజలే తేలుస్తారు. "?పార్టీకే తీవ్ర నష్టం: "నువ్వు నమ్ముకున్న పార్టీలో ఎంతమంది ఇతర పార్టీల నుంచి రాలేదు? వారందరికీ మీ అధినేత గ్రీన్ కార్పెట్ వేసి స్వాగతించలేదా? నీలాంటి వారి మాటల వల్ల మీ అధినేతకు, మీ పార్టీకే తీవ్ర నష్టం జరుగుతుందని గుర్తించాలి. ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో మీకు, మీ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయం." ?కావున, ఇప్పటికైనా పంచ్ ప్రభాకర్ తన పద్ధతి మార్చుకోవాలని, లేనిపక్షంలో ఆర్యవైశ్య సమాజం తరపున తీవ్ర నిరసనలు

ఎదుర్కోవాల్సి వస్తుందని కోనా శ్రీనివాసరావు పత్రికా ప్రకటన ద్వారా హెచ్చరించారు.

ముదిరెడ్డిపల్లెలో మే 30న శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి 9వ వార్షికోత్సవం

ఉష శ్రీ పోరుమామిళ్ళ/కలసపాడు ప్రతినిధి రామలక్షమయ్య ముదిరెడ్డిపల్లె గ్రామంలో వెలసియున్న శ్రీశ్రీశ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి 9వ వార్షికోత్సవ మహోత్సవం ఈ నెల 30-05-2026 (శనివారం) నాడు అత్యంత వైభవంగా జరగనుంది. ఈ మేరకు గ్రామ ప్రజలు మరియు ఆలయ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు.

పూజా కార్యక్రమాల వివరాలు: శనివారం ఉదయం 05:00 గంటల నుండి ప్రాతఃకాలపూజ, గణపతి పూజ, పుణ్యాహవాచనం, కలశస్థాపన, మన్యు సూక్త అభిషేకములు, పంచామృతాభిషేకాలు, అష్టోత్తర శతనామ పూజ, మహా మంగళ హారతి, మంత్రపుష్పం నిర్వహించబడును. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ ఉంటుంది.

భారీ అన్నదానం: మధ్యాహ్నం 12:00 గంటల నుండి భక్తులందరికీ భారీ అన్నదాన కార్యక్రమం కలదు. ఈ అన్నదాన కార్యక్రమానికి దాతలుగా శ్రీ బైరెడ్డి శేషి రెడ్డి గారి ధర్మపత్నీ గురమ్మ మరియు వారి కుటుంబ సభ్యులు వ్యవహరిస్తున్నారు.

సాంస్కృతిక మరియు పోటీల వివరాలు: బండ పందెం (ఎడ్ల బండ లాగుడు పోటీలు): మధ్యాహ్నం 03:00 గంటల నుండి ఈ పోటీలు ప్రారంభమగును. (ఎంట్రీ ఫీజు: రూ. 800/-). బహుమతుల ప్రదాతలు: శింగాల బ్రదర్స్ మరియు వారి యొక్క 9 కుటుంబాలు.

మొదటి బహుమతి: రూ. 60,000/-
రెండవ బహుమతి: రూ. 40,000/-
మూడవ బహుమతి: రూ. 30,000/-
నాలుగవ బహుమతి: రూ. 20,000/-
ఐదవ బహుమతి: రూ. 10,000/-

కులుకు భజన: నటరాజ కులుకు భజన సంఘం, గురువు: కీ.శే. పుల్లయ్య శిష్యబృందం వారిచే భజన కార్యక్రమం నిర్వహించబడును.

గుండు పందెం: శనివారం సాయంత్రం గుండు ఎత్తే పందెం నిర్వహించబడును. బహుమతుల ప్రదాతలు: గాజులపల్లి పెద్ద వెంకట సుబ్బారెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులు.

మొదటి బహుమతి: రూ. 3,116/-
రెండవ బహుమతి: రూ. 2,116/-
మూడవ బహుమతి: రూ. 1,016/-

ఈ కార్యక్రమాలకు భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ముదిరెడ్డిపల్లె గ్రామ ప్రజలు, కమిటీ సభ్యులు కోరారు.

ప్రభుత్వం ఆక్వారంగ అభివృద్ధికి కట్టుబడి ఉంది.

భీమవరం: ఉష శ్రీ మే 26 నాణ్యమైన ఉత్పత్తులు, శాస్త్రీయ పద్ధతుల అమలు, పర్యావరణ పరిరక్షణతో కూడిన ఆక్వా సాగుపై రైతులు దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పేర్కొన్నారు. మంగళవారం పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో ఆక్వారంగం రైతులు, ప్రతినిధులు, ఎగుమతి దారులతో ఆక్వాకల్చర్ రంగం ప్రస్తుతం ఎదుర్కొంటున్న కీలక సమస్యలు మరియు వాటి పరిష్కార మార్గాలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఆక్వా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు గ్రహించి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఎపి ఆక్వా స్టేక్ హోల్డర్స్ భాగస్వాములుగా అందరూ కమిటీ ని ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. అప్సడా (ూూూూ) రిజిస్ట్రేషయిన్ లు వేగవంతం చేయాలని అన్నారు. ఎగుమతిదారులు రేట్లు పెంచేముందు రైతులతో చర్చించాలన్నారు. పెంచిన రేట్లు కనీసం 15 రోజుల వరకు స్థిరంగా ఉండేట్లు చూడాలని తెలియజేశారు. ఏ సీజన్ లో రైతులు రొయ్యలు, చేప పిల్లల విత్తనాలు వేస్తే దిగుబడులు అధికంగా వస్తాయో రైతులకు అవగాహన కలిగించాలని అధికారులకు సూచించారు. ఫెర్టిలైజర్స్ పై రేట్లు నియంత్రణ చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆక్వాకల్చర్ రంగం జిల్లాలో ఆర్థికాభివృద్ధికి ప్రధాన పాత్ర పోషిస్తోందన అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా ఆక్వారంగానికి అంతర్జాతీయ మార్కెట్లో ప్రత్యేకమైన గుర్తింపు ఉందని అన్నారు. రైతులకు ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆక్వా సాగులో విద్యుత్ సరఫరా, నీటి నాణ్యత, వ్యాధి నియంత్రణ, మార్కెట్ ధరలు, ఎగుమతుల పరిస్థితి, అనుమతులకు సంబంధించిన అంశాలపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. జిల్లాలో ఆక్వాకల్చర్ రంగానికి సంబంధించిన సమస్యలు, అభివృద్ధి చర్యలు, రైతుల సంక్షేమం మరియు పరిశ్రమలో ఎదురవుతున్న సమస్యలపై అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. అంతర్జాతీయ మార్కెట్లో నెలకొన్న పరిస్థితుల వలన పెట్టుబడి వ్యయం పెరిగి, రొయ్యలు, చేపల ధరలు తగ్గడం, అదే సమయంలో మేత, విద్యుత్ మరియు లార్వా (ూవవన) ఖర్చులు పెరగడం వలన రైతులు తీవ్ర ఆందోళన కు గురువుతున్నారని అన్నారు. రైతులు ఎవరు ఆందోళన చందవద్దని, పరిస్థితి త్వరలోనే చక్కబడుతుందని రైతులకు తెలియజేశారు. మార్కెట్లో నాణ్యతలేని విత్తనాలు విక్రయించే హ్యాచరీలపై పర్యవేక్షణ పెంచాలని అధికారులకు సూచించారు. ఆక్వా సాగులో వస్తున్న కొత్త రకం వైరస్లు, వ్యాధుల వ్యాప్తి నియంత్రణ కు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆక్వా రైతులకు విద్యుత్ సరఫరా లో ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలన్నారు. "ఆక్వా రంగం" రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నుముక లాంటిదని, రైతులు నష్టపోకుండా నాణ్యమైన ఇన్పుట్స్ (మేత, విత్తనం) సరసమైన ధరలకే లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. దళారీ వ్యవస్థను అరికట్టేందుకు కఠినమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అంతర్జాతీయ మార్కెట్లో పోటీని తట్టుకునేలా సరికొత్త సాంకేతికతను రైతులకు తెలియజేయాలన్నారు. నకిలీ మందులు, నాణ్యత లేని మేత విక్రయించే సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. స్థానిక మార్కెట్లలో కూడా ఆక్వా ఉత్పత్తుల వినియోగాన్ని పెంచేవిధంగా ప్రచారం చేయాలని అన్నారు. వ్యాపారవేత్తలు, రైతులు సమిష్టి కృషితోనే సమస్యలు ఎదుర్కోవచ్చని అన్నారు. ఈ సమావేశంలో అప్సడా డైరెక్టర్ వి.సత్యనారాయణరాజు, జిల్లా మత్స్య శాఖ అధికారి డి.శ్రీనివాస్, సహాయ సంచాలకులు ఎల్. ఎల్. ఎన్. రాజు, ఎంపెడా డిడి ఆనంద్, ఆక్వా రంగరైతులు మరియు ప్రతినిధులు, హ్యాచరీ యజమానులు, ఫీడ్ కంపెనీ ప్రతినిధులు, ఎగుమతిదారులు, మత్స్యశాఖ అధికారులు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఎం తేజోమూర్తికి శుభాకాంక్షలు తెలిపిన లోకేష్ - కోటపాటి

ఉష శ్రీ పామూరు ప్రతినిధి రజియా సయ్యద్ మిత్రులు, ప్రముఖ విద్య వేత్త, విద్యారంగంలో ఎందరో భవిష్యత్తును తీర్చిదిద్ది నేడు రెడ్ క్రాస్ ద్వారా ఎంతోమందికి సేవలు అందించేందుకు తోడ్పడుతుందని. మీ నైతృత్వంలో చిత్తూరు జిల్లా రెడ్ క్రాస్ సంస్థ మరింత ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ డాక్టర్ ఎం.తేజమూర్తి కి శుభాకాంక్షలు తెలిపిన విద్యా,ఐటీ శాఖ మంత్రి వర్యులు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ బాబు, టిడిపి సీనియర్ నాయకులు కోటపాటి జనార్ధన్

మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

ఉష శ్రీ పామూరు ప్రతినిధి రజియా సయ్యద్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, కనిగిరి శాసనసభ్యులు, ఒంగోలు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సూచనల మేరకు నేడు 27 రేపు 28 తేదీలలో నిర్వహించే పసుపు పండుగ, మహానాడు 2026 కార్యక్రమం హైబ్రిడ్ విధానంలో మండలంలోని పదవ క్లస్టర్ ఇంచార్జ్ గుంటుపల్లి శ్రీనివాసులు ఆధ్వర్యంలో స్థానిక శేష మహల్ లొ ఎల్ ఈ డీ స్క్రీన్ ల మీద నిర్వహించడం జరుగుతుందని కావున 25 పంచాయతీల గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్, రాష్ట్ర,జిల్లా నియోజకవర్గ, మండల నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళా నాయకులు, కే ఎస్ ఎస్ సభ్యులు అందరూ తప్పకుండా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ గౌస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

ఉష శ్రీ పామూరు ప్రతినిధి రజియా సయ్యద్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, కనిగిరి శాసనసభ్యులు, ఒంగోలు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సూచనల మేరకు నేడు 27 రేపు 28 తేదీలలో నిర్వహించే పసుపు పండుగ, మహానాడు 2026 కార్యక్రమం హైబ్రిడ్ విధానంలో మండలంలోని స్థానిక పార్టీ కార్యాలయం పక్కన కాలీ స్థలంలో ఎల్ ఈ డీ స్క్రీన్ ల మీద నిర్వహించడం జరుగుతుందని కావున 23 పంచాయతీల గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్, రాష్ట్ర,జిల్లా నియోజకవర్గ, మండల నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళా నాయకులు, కే ఎస్ ఎస్ సభ్యులు అందరూ తప్పకుండా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టిడిపి రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి, ఉమ్మనపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు ముప్వా రంగ సాయి యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

మహానాడు పండుగ ఏర్పాట్లను పర్యవేక్షించిన గుంటుపల్లి శ్రీనివాసులు

ఉష శ్రీ ఆర్ సి ఇంచార్జి కనిగిరి యాటా రాఘవేంద్ర.పామూరులో మహానాడు ఏర్పాట్లు పరిశీలిస్తున్న రాష్ట్ర కార్యదర్శి సుధా పామూరు మండలంలోని క్లస్టర్ 10 లో జరుగుతున్న మహానాడు ఏర్పాట్లు రాష్ట్ర పార్టీ కార్యదర్శి సుధాకర్ మంగళవారం రాత్రి పరిశీలించారు గుంటుపల్లి శ్రీనివాసులు ఆధ్వర్యంలో శేషమహాల్ థియేటర్లో వర్చువల్గా నిర్వహించే పసుపు పండుగ కార్యక్రమానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహిస్తుండటం పట్ల రాష్ట్ర కార్యదర్శి సుధా సంతృప్తి వ్యక్తం చేశారు.

'మహానాడు ' పసుపు పండగ విజయ వంతం చేయండి చుంచు కొండయ్య

ఉష శ్రీ పామూరు ప్రతినిధి రజియా సయ్యద్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, కనిగిరి శాసనసభ్యులు, ఒంగోలు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సూచనల మేరకు నేడు 27 రేపు 28 తేదీలలో నిర్వహించే పసుపు పండుగ, మహానాడు 2026 కార్యక్రమం హైబ్రిడ్ విధానంలో మండలంలోని బోట్ల గూడూరు గ్రామపంచాయతీ లోని 11వ క్లస్టర్ ఇంచార్జ్ అడుసు మల్లి ప్రభాకర్ చౌదరి ఆధ్వర్యంలో ఎల్ ఈ డీ స్క్రీన్ మీద నిర్వహించడం జరుగుతుందని కావున 25 పంచాయతీల గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్, రాష్ట్ర,జిల్లా నియోజకవర్గ, మండల నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళా నాయకులు, కే ఎస్ ఎస్ సభ్యులు అందరూ తప్పకుండా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మోపాడు రిజర్వాయర్ చైర్మన్ చుంచుకొండయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

పరిశ్రమల సమస్యలను పరిష్కరించడం అధికారులు బాధ్యత

భీమవరం: ఉష శ్రీ మే 26 జిల్లా కలెక్టరేట్‌లోని వశిష్ట సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పరిశ్రమల అభివృద్ధి, యువ పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం, పరిశ్రమల విస్తరణ, ప్రభుత్వ సబ్సిడీలు, టూరిజం ప్రాజెక్టులు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి అధికారులు మార్గదర్శకులుగా వ్యవహరించాలని సూచించారు. యువత స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయడానికి అనుకూల వాతావరణం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పరిశ్రమలు స్థాపించిన తరువాత వాటి నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరిశ్రమలలో నైపుణ్యంతో కూడిన కార్మికుల కొరత, ఎగుమతుల అవకాశాల లభ్యత, ప్యాకింగ్ మరియు బ్రాండింగ్ సమస్యలు, ముడి సరుకు అందుబాటు వంటి అంశాలు ప్రధాన సవాళ్లుగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సమస్యలను అధిగమించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. క్లస్టర్ల రూపకల్పన చేసుకున్న పారిశ్రామికవేత్తలకు డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్) తయారీలో సహకారం అందించడంతో పాటు, పరిశ్రమ స్థాపన నుండి ఉత్పత్తి ప్రారంభ దశ వరకు ప్రభుత్వ యంత్రాంగం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. జిల్లాలో తయారవుతున్న నాణ్యమైన ఉత్పత్తులకు సరైన బ్రాండింగ్, ఆకర్షణీయమైన ప్యాకేజింగ్ లేకపోవడం వల్ల ఆశించిన స్థాయిలో మార్కెట్ విలువ దక్కడం లేదని కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్పత్తులకు అనుబంధ బై-ప్రొడక్ట్స్ తయారీ ద్వారా అదనపు విలువను సృష్టించి, వ్యర్థాలను తగ్గిస్తూ ఆదాయాన్ని పెంచుకోవచ్చని సూచించారు. సమావేశంలో పలువురు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు తమ ప్రాజెక్టులను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అల్యూమినియం బిస్కెట్ల తయారీ యూనిట్ స్థాపనకు భూమి కేటాయింపు, కొమరాడలో పెట్ బాటిల్స్ పరిశ్రమ విస్తరణ, మార్టేరు మండలం జగన్నాథపురానికి చెందిన గోపాలకృష్ణ ఫ్యాక్టరీ విద్యుత్ సమస్య పరిష్కారం, మష్రూమ్ ఇండస్ట్రీ స్థాపన, గోదావరి కొబ్బరి క్లస్టర్ ఏర్పాటు తదితర అంశాలపై సహకారం కోరారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని తెలిపారు. ప్రభుత్వ సబ్సిడీల వినియోగంపై అధికారులు పారిశ్రామికవేత్తలకు మార్గనిర్దేశం చేస్తారని చెప్పారు. జిల్లాలో భూముల కొరత ఉన్న నేపథ్యంలో ఇండస్ట్రియల్ పార్కులలో పరిశ్రమల స్థాపనకు అవకాశాలు కల్పిస్తామని వెల్లడించారు. సింగిల్ డెస్క్ పాలసీ అమలుపై సమీక్ష నిర్వహిస్తూ, ఏప్రిల్ 28 నుండి మే 26, 2026 వరకు ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు 10 దరఖాస్తులు అందగా, వాటిలో 6 దరఖాస్తులు ఆమోదించబడినట్లు, ఒకటి తిరస్కరించబడినట్లు, మరో మూడు దరఖాస్తులు పరిశీలనలో ఉన్నట్లు తెలిపారు. ఫ్యాక్టరీ శాఖకు అందిన 17 దరఖాస్తుల్లో 14 దరఖాస్తులు మంజూరు చేయబడగా, మిగిలిన మూడు దరఖాస్తులు పరిష్కార దశలో ఉన్నాయని పేర్కొన్నారు. బాయిలర్ శాఖకు సంబంధించి వచ్చిన ఒక దరఖాస్తు కూడా పరిశీలనలో ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో టూరిజం అభివృద్ధికి సంబంధించి కూడా పలువురు ఔత్సాహికవేత్తలు ముందుకు రావడం సంతోషకరమని కలెక్టర్ పేర్కొన్నారు. రిసార్ట్స్ నిర్మాణం, బోటింగ్, రిక్రియేషన్ టూరిజం వంటి ప్రాజెక్టుల ద్వారా జిల్లాకు పర్యాటక రంగంలో మంచి అవకాశాలు ఉన్నాయని అన్నారు. అన్ని ప్రాజెక్టులు విజయవంతంగా స్థాపించబడాలని ఆకాంక్షిస్తూ జిల్లా కలెక్టర్ సమావేశాన్ని ముగించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, జిల్లా టూరిజం అధికారి ఏ.వెంకట అప్పారావు, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ ఏ.నాగేంద్ర ప్రసాద్, నాబార్డ్ డీడీఎం, జిల్లా రవాణా శాఖ అధికారి కృష్ణారావు, జిల్లా కార్మిక శాఖ అధికారి ఆకన లక్ష్మి, జిల్లా చేనేత జౌళి శాఖ అధికారి అప్పారావు, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ స్వాతి, నూతన పారిశ్రామికవేత్తలు, తదితరులు పాల్గొన్నారు.

"వర్చువల్ మహానాడు ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే ముత్తుముల.

గిద్దలూరు: గిద్దలూరు పట్టణంలోని తిరుమల కన్వెన్షన్ హాల్ లో రేపటి నుండి రెండు రోజుల పాటు జరగనున్న వర్చువల్ మహానాడు కార్యక్రమ ఏర్పాట్లను గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి మంగళవారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యక్రమ కమిటీ సభ్యులతో మాట్లాడి సాంస్కృతిక కార్యక్రమాలు, అలంకరణ, సభా వేదిక, భోజన వసతులు, త్రాగునీటి సౌకర్యాలు, కార్యక్రమ ఏర్పాట్లు తదితర అంశాల పై చర్చించారు. రేపటి నుండి జరగబోయే వర్చువల్ మహానాడు కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గ మహానాడు పరిశీలకులు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జి. దశరథ ఆచారి మరియు పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

10 క్లస్టర్ లలో మహానాడు కార్యక్రమ వివరాలు

గిద్దలూరు, ఉష శ్రీ 1) గిద్దలూరు పట్టణంలోని తిరుమల కన్వెన్షన్ హాల్ నందు
2) గిద్దలూరు మండలం 1.కృష్ణం శెట్టి పల్లె గ్రామంలో ప్రతాప్ రెడ్డి కాలనీ లో , 2.తాళ్ళపల్లి గ్రామంలో
3)రాచర్ల మండలం పట్టణంలోని స్పందన స్కూల్ వెనుక భాగంలో
4) కంబం మండలం 1.వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో 2. తురుమెళ్ళ గ్రామంలో ఫారెస్ట్ ఆఫీస్ ఎదురుగా
5) అర్ధవీడు మండలం అర్ధవీడు సాయి ఫంక్షన్ హాల్ నందు
6) బేస్తవారిపేట మండలం 1.పట్టణంలోని శివాలయం ప్రక్కన ఉన్న చంద్రమౌళి ఫంక్షన్ హాల్ నందు
2. గల్జేరుగుల్ల గ్రామంలో
7) కొమరోలు మండలం పట్టణం లోని స్టేట్ బ్యాంక్ ఎదురు సంజీవరెడ్డి గారి నివాసం దగ్గర
ఈ ప్రాంతంలో మహానాడు 2 రోజులు కార్యక్రమం నిర్వహించబడును బూత్ లెవెల్ స్థాయిలో కుటుంబ సాధికార సభ్యులు, నాయకులు, పార్టీ అభిమానులు మహానాడు పండుగ కార్యక్రమంలో పాల్గొనవలెను.

సంపూర్ణ అక్షరాస్యతా జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం

భీమవరం: ఉష శ్రీ మే 26: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉల్లాస్ అక్షరాంధ్ర కార్యక్రమం రెండో దశ అమలుకు సంబంధించి మంగళవారం కలెక్టర్ ఛాంబర్ నుండి జిల్లా స్థాయి కన్వెర్జెన్సీ సమావేశం జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించడం జరిగింది. వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో కార్యక్రమ అమలు విధానం, లక్ష్యాలు, శిక్షణా షెడ్యూల్, అక్షరాంధ్ర యాప్ ద్వారా లెర్నర్స్ --వాలంటీర్ టీచర్ల అనుసంధాన ప్రక్రియ తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లాలో 2026--27 సంవత్సరానికి సంబంధించి మొత్తం 1,05,561 మంది నిరక్షరాస్యులను సంబంధిత గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా గుర్తించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఈ సంవత్సరం 52,781 మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం నిర్దేశించిందని తెలిపారు. మిగిలిన 52,780 మందికి వచ్చే ఏడాది అక్షరాస్యత కల్పించి 2027 నాటికి జిల్లాను సంపూర్ణ అక్షరాస్య జిల్లాగా నిలపాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొన్నారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో ఉన్న నిరక్షరాస్యులను పూర్తిస్థాయిలో గుర్తించి, వారందరికీ అక్షరాస్యత అందించేందుకు సంబంధిత శాఖలు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. అక్షరాస్యత కార్యక్రమం కేవలం చదవడం, రాయడం నేర్పించడం మాత్రమే కాకుండా, సమాజంలో ఆత్మవిశ్వాసం పెంపొందించే ఉద్యమంగా తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అక్షరాంధ్ర రెండో దశ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని, ప్రతి శాఖ సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అక్షరాంధ్ర యాప్ ద్వారా లెర్నర్లు మరియు వాలంటీర్ టీచర్లను అనుసంధానం చేసే ప్రక్రియను మే 28 నుండి ప్రారంభించి వచ్చే నెల 20వ తేదీలోపు పూర్తిచేయాలని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంపీడీవోలు, స్వర్ణగ్రామ సిబ్బంది, పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్లు, స్వర్ణవార్డు సిబ్బంది సమన్వయంతో ఈ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి నిరక్షరాస్యుడిని యాప్‌లో నమోదు చేయడమే కాకుండా, వారికి బోధించేందుకు తగిన వాలంటీర్లను సమర్థవంతంగా అనుసంధానం చేయాలని సూచించారు. వయోజన విద్య జిల్లా నోడల్ అధికారి కె.వి.వి సత్యనారాయణ మాట్లాడుతూ, ఈ ఏడాది మొదటి విడతలో డీఆర్డీఏ ఆధ్వర్యంలో 26,313 మంది నిరక్షరాస్య డ్వాక్రా మహిళలను గుర్తించామని తెలిపారు. అలాగే డ్వామా ద్వారా ఉపాధి హామీ పనుల్లో పాల్గొంటున్న 19,920 మంది నిరక్షరాస్య పురుషులను గుర్తించినట్లు వెల్లడించారు. మెప్మా ఆధ్వర్యంలో పట్టణ ప్రాంతాలకు చెందిన 6,548 మంది మహిళలకు అక్షరాస్యత కల్పించాల్సి ఉందన్నారు. అక్షరాంధ్ర కార్యక్రమానికి సంబంధించిన శిక్షణా షెడ్యూల్‌ను ప్రభుత్వం ఇప్పటికే ఖరారు చేసిందని ఆయన తెలిపారు. రాష్ట్ర స్థాయి శిక్షణ కార్యక్రమం జూన్ 23న నిర్వహించబడుతుందని, అనంతరం జూన్ 30న జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. అలాగే జూలై 1 నుండి జూలై 20 వరకు మండల స్థాయిలో శిక్షణ తరగతులు నిర్వహించబడతాయని తెలిపారు. జూలై 21 నుండి జిల్లావ్యాప్తంగా అక్షరాంధ్ర తరగతులు ప్రారంభించి 2027 మార్చి 15 వరకు నిరంతరంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అనంతరం మార్చి నెల చివరలో ఎఫ్ఎల్ఎన్ఏటీ (ఖీూచీూ) పరీక్ష నిర్వహించి అభ్యాసకుల అక్షరాస్యత స్థాయిని అంచనా వేయనున్నట్లు తెలియజేశారు. అక్షరాస్యత సాధనలో పశ్చిమగోదావరి జిల్లా రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలవాలని, ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని5 జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ జూమ్ కాన్ఫరెన్స్‌లో వయోజన విద్యాశాఖ నోడల్ అధికారి కెవివి సత్యనారాయణ, జెడ్పి సీఈవో పి. జగదాంబ, డిఆర్డిఏ పీడీ ఎంఎస్ఎస్ వేణుగోపాల్, డిపిఆర్ఓ టి.నాగేశ్వరరావు, డ్వామా పి.డి కె.సి.హెచ్.అప్పారావు, సిపిఓ శివ పార్వతి, డిపిఓ వై.దోసిరెడ్డి, ఐసిడిఎస్ పిడి డి.శ్రీలక్ష్మి, మెప్మా పీడీ హెప్సిబా, డీఈవో ఇ.నారాయణ పాల్గొన్నారు.

కిశోర బాలికల హక్కుల పరిరక్షణకు బాలల పార్లమెంట్ బలోపేతం అవసరం : పెద్దిపాగ అనీల్ కుమార్

తుళ్ళూరు, (ఉష శ్రీ)మే 26: తుళ్ళూరు మండలం మందడం గ్రామంలో గుడ్ షెపర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలోని చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ ద్వారా మంగళవారం "కిశోర బాలికల హక్కుల పరిరక్షణ కోసం బాలల పార్లమెంట్ బలోపేతం" అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ సిబ్బంది పెద్దిపాగ అనీల్ కుమార్ మాట్లాడుతూ బాలలు, కిశోర బాలికలకు తమ హక్కులపై అవగాహన కల్పించడం, వారిలో నాయకత్వ లక్షణాలు మరియు నైపుణ్యాలను అభివృద్ధి చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. సమాజంలో ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా వ్యక్తపరచుకోవడం, వాటికి పరిష్కార మార్గాలు అన్వేషించే సామర్థ్యాన్ని పెంపొందించేందుకు బాలల పార్లమెంట్ కీలక వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. బాలల హక్కులు, ఉచిత నిర్బంధ విద్య హక్కు, సంపూర్ణ ఆరోగ్య హక్కు, బాలల పార్లమెంట్ నిర్మాణం, సభ్యుల పాత్రలు మరియు బాధ్యతలపై వివరంగా అవగాహన కల్పించినట్లు తెలిపారు. అలాగే కిశోర బాలికల్లో లింగ సమానత్వం, వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారం, ఆరోగ్యం, భద్రత వంటి అంశాలపై చైతన్యం తీసుకువస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సిస్టర్ విద్యా, గ్రామస్థులు, బాలల పార్లమెంట్ సభ్యులు, కిశోర బాలికలు, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోక్సో చట్టాలపై ఆటో డ్రైవర్లకు అవగాహన

విజయవాడ, కమిషనరేట్ (ఉష శ్రీ) మే 26: మహిళలపై, చిన్నారులపై జరుగుతున్న లైంగిక దాడుల నివారణతో పాటు పోక్సో చట్టంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఎన్‌టీఆర్ జిల్లా పోలీసులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కమిషనర్ ఎస్.వి. రాజశేఖర బాబు ఐపీఎస్ ఆదేశాల మేరకు, డీసీపీ కె.జి.వి. సరిత ఐపీఎస్ పర్యవేక్షణలో మహిళా పోలీస్ స్టేషన్ ఏసీపీ టి. దైవ ప్రసాద్, ఇన్‌స్పెక్టర్ కె. వాసవి, కొత్తపేట సీఐ చిన్న కొండలరావు ఆధ్వర్యంలో మంగళవారం చిట్టీనగర్ మోతీ మసీదు వద్ద ఆటో డ్రైవర్లకు పోక్సో చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ సమాజంలో రోజురోజుకు పెరుగుతున్న పోక్సో కేసులు యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. చట్టాలపై సరైన అవగాహన లేకపోవడం, మత్తు పదార్థాలకు బానిస కావడం, వ్యామోహంతో మైనర్ బాలికలను ప్రేమ పేరుతో వేధించడం వంటి చర్యల వల్ల అనేక మంది యువకులు కఠిన శిక్షలకు గురవుతున్నారని తెలిపారు. 18 సంవత్సరాల లోపు వయస్సు గల బాలికలను ప్రేమ పేరుతో వెంటపడటం, వేధించడం, వివాహం చేసుకోవడం లేదా లైంగిక చర్యలకు పాల్పడటం --- బాలిక సమ్మతితో జరిగినా --- పోక్సో చట్టం ప్రకారం నేరమని స్పష్టం చేశారు. ఇలాంటి కేసుల్లో మూడు సంవత్సరాల నుంచి 20 సంవత్సరాల వరకు జైలు శిక్షలు, కొన్ని సందర్భాల్లో జీవిత ఖైదు వరకు విధించే అవకాశం ఉందని హెచ్చరించారు. మైనర్ బాలికల పట్ల ఎలాంటి అనుచిత ప్రవర్తనకు పాల్పడవద్దని అధికారులు సూచించారు. ప్రజల్లో చైతన్యం పెంచే ఉద్దేశంతో ఆటోలకు పోక్సో చట్టాలపై అవగాహన స్టిక్కర్లు కూడా అతికించారు.

వడదెబ్బకు ఓ వృద్ధురాలు మృతి..

శివం పౌండేషన్ అంత్యక్రియలు..

ఒంగోలు ఉష శ్రీ మే 26:- ఏ దిక్కులేని ఓ అభాగ్యురాలు.. నిస్సహాయ స్థితిలో వడ్డదెబ్బతో మృతి చెందింది ... ఒంగోలు బండ్లమెట్ట సెంటర్ భీమరాజు వారి వీధిలో నివాసముండే చదరగా పట్నం ముత్తులక్ష్మి అనే వృద్ధురాలు మంగళవారం వడదెబ్బతో మృతి చెందింది... ముత్తు లక్ష్మి 40 సంవత్సరాలుగా ఇక్కడే నివాసం ఉంటూ.... సమీప ఇళ్లలో చిన్న చిన్న పనులు చేసుకుంటూ అద్దె ఇంట్లో నివాసం ఉంటుంది... గత రెండు రోజులుగా అధిక ఉష్ణోగ్రతల వల్ల వడదెబ్బకు వృద్ధురాలు మృతి చెందారు... నా అని చెప్పుకునే వారు ఎవరూ లేని ముత్తు లక్ష్మి అంత్యక్రియలు చేయమని..శివం పౌండేషన్ ఫౌండర్ గొల్లపూడి శ్రీహరి ని ఆశ్రయించారు... వృద్ధురాలి మృతదేహం కు కమ్మ పాలెం లోని స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు .. ఈ కార్యక్రమంలో స్థానికులు నేరెళ్ల శ్రీనివాస రావు, సిహెచ్ అశోక్ , సిహెచ్ మంగ, జి రాంబాబు, ఈ భాస్కరరావు, పి రమేష్,తిరుమల రావు,సతీష్ కుమార్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

గిద్దలూరు - నంద్యాల రోడ్డుపై మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆకస్మిక తనిఖీ.

గిద్దలూరు, ఉష శ్రీ దిగుమెట్ట సమీపంలో గిద్దలూరు – నంద్యాల రహదారి అభివృద్ధి పనులను ఆర్ & బి శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జరుగుతున్న రహదారి పనుల నాణ్యతను మంత్రి స్వయంగా పరిశీలించారు. పనుల్లో ఎలాంటి రాజీ లేకుండా నాణ్యత ప్రమాణాలు పాటించాలని, అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు మెరుగైన, నాణ్యమైన రహదారులు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు.

ఆకివీడు లో ఆటో డ్రైవర్లకు సీఐ కౌన్సిలింగ్

ఆకివీడు: ఉష శ్రీ మే 26 పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడులో నిబంధనలు పాటించని ఆటో డ్రైవర్లపై చట్టపరమైన చర్యలు తప్పవని సీఐ కాళీ చరణ్ హెచ్చరించారు. ఆకివీడులో మంగళవారం రాత్రి ఆటో డ్రైవర్లకు సీఐ కౌన్సిలింగ్ నిర్వహించారు. వాహనాలను ఎక్కడ పడితే అక్కడ ఆపివేయడం వల్ల ఆటో వెనుక వచ్చే వారు ప్రమాదాలకు గురవుతున్నారు అన్నారు.. ఆ కారణంగా ప్రమాదాలు పెరుగుతున్నాయని డ్రైవర్లు తమ ప్రవర్తన మార్చుకోవాలని అన్నారు. ఆటో డ్రైవర్ లు రాత్రి వేళల్లో కిరాయికి వెళ్లే సమయంలో ప్రతి ఒక్కరూ ఖాకీ చొక్కా ధరించాలన్నారు.. ప్రవర్తన మార్చుకోకపోతే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఖాకీ చొక్కాలు వేసుకోకుండా ఆటోలు నడుపుతున్న డ్రైవర్లను బైపాస్ రోడ్డు వద్ద ఆపి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ హనుమంతు నాగరాజు, మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆకివీడులో బడ్డీ కొట్టులు తనిఖీ చేసిన సీఐ: కాళీ చరణ్

ఆకివీడు: (ఉష శ్రీ) మే 26 ఆకివీడులో విద్యా సంస్థలకు 500 మీటర్ల దూరంలో సిగరెట్లు మరియు మత్తు పదార్థాలు అమ్మకూడదు అనే నిబంధన ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ కాళీ చరణ్ అన్నారు. స్థానిక విద్యా వికాస్ కళాశాల, జిల్లా పరిషత్ హై స్కూల్ సమీపంలో ఉన్న బడ్డీ దుకాణంలో తనిఖీ చేసి అక్కడ ఉన్న సిగరెట్లు సీజ్ చేశారు. విద్యా సంస్థలకు దగ్గర్లో సిగరెట్లు మత్తుపదార్థాలు ఉండటం వల్ల యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు అని అన్నారు. విద్యాసంస్థలకు దగ్గరలో సిగరెట్ మరియు మత్తు పదార్థాలు అమ్మ కూడదు అనే నిబంధన ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వర్చువల్ మహానాడు ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు ఉష శ్రీ మే 26 :- గిద్దలూరు పట్టణంలోని శ్రీ తిరుమల కన్వెన్షన్ హాల్ లో రేపటి నుండి రెండు రోజుల పాటు జరగనున్న వర్చువల్ మహానాడు కార్యక్రమ ఏర్పాట్లను గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి మంగళవారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యక్రమ కమిటీ సభ్యులతో మాట్లాడి సాంస్కృతిక కార్యక్రమాలు, అలంకరణ, సభా వేదిక, భోజన వసతులు, త్రాగునీటి సౌకర్యాలు, కార్యక్రమ ఏర్పాట్లు తదితర అంశాల పై చర్చించారు. నేటి నుండి జరగబోయే వర్చువల్ మహానాడు కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గ మహానాడు పరిశీలకులు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జి. దశరథ ఆచారి మరియు పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వేటాడకుండానే ఆహారం వెచ్చనైన ఆవాసం ఈ రెండింటి కోసమే జనావాసాల్లోకి వన్యప్రాణులు

నంద్యాల జిల్లా శ్రీశైలం మండలం సుండిపెంట ఏపీ జెన్కో కాలనీ సమీపంలో చిరుత పులి హల్చల్..!

శ్రీశైలం మండలం ఉష శ్రీ మే:26: నంద్యాల జిల్లా శ్రీశైలం మండలం పరిసర ప్రాంతంలో అడవుల్లో సరైన ఆహారం, దొరకక చిరుతలు ఎలుగుబంట్లు పెద్ద పులులు అరణ్యాలు వీడి, తరచూ జనావాసాల్లోకి వస్తున్నాయి. గ్రామాలకు సమీపంగా ఉన్న గుట్టలను తమ ఆవాసాలుగా మార్చుకొని, చిన్నారులపై కుక్కలపై మరియు పశువులపై దాడులకు పాల్పడుతున్నాయి అడవి శివారు ప్రాంతాల్లో కుక్కలు, గొర్రెలు, మేకలు, పశువులను ఉంచడంతో చిరుత పులులకు వేటాడకుండానే నచ్చిన ఆహారం దొరకినట్లవుతుంది. దీంతో అవి ఇక్కడే ఉండటానికి ఇష్టపడుతున్నాయి. పైగా ఇక్కడ వెచ్చని ఆవాసం లభించడంతో ఎలాంటి జంకులు లేకుండా శివారు ప్రాంతాలకు వస్తున్నాయి. దీంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. అటవీ శాఖ ఆఫీసర్లు అవగాహన కల్పించాలని, చిరుతల బారి నుంచి తమను, తమ పశువులను రక్షించాలని రైతులు వేడుకుంటున్నారు.

గ్రామాల శివారు ప్రాంతాల్లో కొన్ని ఉదాహరణలు..! గత కొన్ని నెలల నుంచి శ్రీశైలం లింగాల గట్టు సుండిపెంట గ్రామాల శివారు ప్రాంతాల్లో చిరుతపులు పెద్ద పులులు ఎలుగుబంట్లు సంచారం ఎక్కువైంది ఇదే అనుకుంటే ఇప్పుడు శ్రీశైలానికి సమీపంలో గతంలో పది కిలోమీటర్ల దూరం లోని ప్రకాశం జిల్లా చిన్నారుట్ల చెంచు గిరిజనులు నివాసం ఉండే గూడెంలో నివాసముంటున్న కుడుముల అంజమ్మపై చిరుత పులి దాడి చేసింది ఇంటి బయట నిద్రిస్తున్న చిన్నారిని చిరుతపులి ఎత్తుకెళ్తుండగా తండ్రి అంజయ్య గమనించి బిగ్గరగా కేకలు వేస్తూ తరిమారు దీంతో చెట్ల పొదల్లో వదిలేసి వెళ్లినట్లు బంధువులు తెలిపారు చిన్నారి తల, పొట్ట భాగాన గాయాలు కావడంతో సున్నిపెంట ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స చేయించామన్నారు ఇది ఇలా ఉంటే గతంలో నంద్యాల జిల్లా లోని గాజులపల్లె అడవి ప్రాంతంలో ఒక మహిళపై చిరుత పులి దాడి చేసి మృతి చెందిన సంఘటన అందరికీ తెలిసిందే అదేవిధంగా ఆత్మకూరు కొత్తపల్లె గ్రామంలో గతంలో పెద్దపులి గిరిజన యువకుడు పై దాడి చేసిన సంఘటన మరువక మునిపే గతంలో రాత్రి ప్రకాశం జిల్లా దోర్నాల మండలం చిన్నారుట్ల గిరిజన గూడెంలో నిద్రిస్తున్న చిన్నారిపై చిరుత పులి దాడి చేసి ఎత్తుకెళ్లే సంఘటనలో తల్లిదండ్రులు గమనించి అప్రమత్తం అవడంతో చిన్నారి ప్రాణాలు దక్కించుకున్నారు ఇటువంటి నంద్యాల జిల్లా శ్రీశైలం మండలం సున్నిపెంట జెన్కో కాలనీ సమీపంలో ఒక బోన్లో కోళ్లు ఉండగా కోళ్ల ఇచ్చినందుకు చిరుత పులి వాటిని పట్టుకున్నందుకు ప్రయత్నం చేసింది కానీ ఫలితం లేకపోవడంతో అడవిలోకి పారిపోయింది ఈ సంఘటనలు అడవి దగ్గర ఉండే గ్రామాల పరిసరాలలో అడవి శాఖ అధికారులు సిబ్బందితో గట్టిగా గస్తీ ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేయాలని ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు

అటవీ అధికారులు ఏం అంటున్నారంటే..! అటవీ ప్రాంతాలకు ఒంటరిగా కాకుండా గుంపులుగా వెళ్లాలి.రాత్రి , తెల్లవారుజాము సమయాల్లో అటవీ దగ్గర అటువేపుగా ఒంటరిగా వెళ్లరాదు.పిల్లలను పశువుల మేత కోసం పొలాల వద్దకు పంపొద్దు శివారు ప్రాంతాల్లో ఆహారం, మాంసాహార అవశేషాలు పారేయొద్దు .పశువులను బలమైన కంచెతో ఉన్న షెడ్డుల్లో ఉండేలా చూడాలి.చిరుతలు మనకు ఎదురు పడితే పరిగెత్తకూడదు. భయపడకుండా చేతులు పైకెత్తి నెమ్మదిగా వెనక్కి అడుగులు వేయాలి. అరుపులు కేకలు వేస్తే వాటిని రెచ్చగొట్టినట్లే. వాటిని తరిమే ప్రయత్నం ఎట్టి పరిస్థితుల్లో చేయొద్దు అటవీ శాఖ అధికారులు ప్రజలను హెచ్చరిస్తున్నారు

ఒకపక్క మండల తాసిల్దార్ నోటీసులు మరో పక్క అక్రమ నిర్మాణాలు వాటిని ఆపేదెవరు...?

- ఆక్రమణలకు అడ్డుకట్ట పడేనా వడ్డించేవాడు మనవాడైతే ఏ బంతిలో కూర్చుంటే ఏమిటీ ?
- అనేది పాత సామెత.. అధికారులు అధికార పార్టీ నాయకులు మనోళ్లు అయితే.. ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్నా.. వాటి జోలికెవరూ రారనేది కొత్త సామెత..?
- ప్రస్తుతం నంద్యాల జిల్లా శ్రీశైలం మండలం సుండిపెంట గ్రామంలో ఇదే తీరున అక్రమార్కుల భూ దందా సాగుతున్నది...?
- భూ ఆక్రమణలకు అడ్డుకట్ట పడేనా స్థానికంగా రూ.కోట్ల విలువైన ప్రభుత్వ స్థలాల కబ్జా
- అడ్డుకట్ట వేయడంలో అధికార యంత్రాంగం విఫలం
- భూ దందాలపై నంద్యాల జిల్లా కలెక్టర్ కోర్టు ఆదేశాల మేరకు సీరియస్ ఇటీవల జరిగిన మండల అధికారుల సమావేశంలో ఏ నిర్ణయాలు తీసుకున్నారు

శ్రీశైలం మండలం ఉష శ్రీ మే:26: వడ్డించేవాడు మనవాడైతే ఏ బంతిలో కూర్చుంటే ఏమిటీ ? అనేది పాత సామెత.. అధికారులు అధికార పార్టీ నాయకులు మనోళ్లు అయితే.. ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్నా.. వాటి జోలికెవరూ రారనేది కొత్త సామెత.. ప్రస్తుతం నంద్యాల జిల్లా శ్రీశైలం మండలం సుండిపెంట గ్రామంలో ఇదే తీరున అక్రమార్కుల భూ దందా సాగుతున్నది. శ్రీశైల మండలం సుండిపెంట గ్రామంలో ప్రభుత్వ భూ ఆక్రమణల పర్వం జోరుగా సాగుతున్నది. అడ్డుకట్ట వేయడంలో అధికార యంత్రాంగం విఫలమైందన్న ఆరోపణలు వస్తున్నాయి. ఎవరైనా ఫిర్యాదు చేస్తే తప్ప అధికారులు స్పందించడం లేదు స్పందించిన వారి ఆదేశాలను భూ అక్రమ దారులు అక్రమ నిర్మాణదారులు లెక్కచేయడం లేదు అదీ మొక్కుబడిగా దాడులు చేయడం.. ఆ తర్వాత మిన్నకుండిపోతుండడం షరా మామూలైంది. ఇటీవల నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీశైల మండలం సుండిపెంట గ్రామంలోని భూ ఆక్రమణలపై కోర్టు ఆదేశాల మేరకు ప్రత్యేక ఫోకస్ పెట్టినట్లు తెలుస్తుంది రెవెన్యూ అటవీ ఇరిగేషన్ పంచాయతీరాజ్ శాఖ అధికారులతో ఇటీవల నిర్వహించిన సమావేశంలోనూ అధికారుల తీరుపై సీరియస్ అయినట్లు తెలిసింది. ఇకపై కఠినంగా వ్యవహరించాలని, సైన్ బోర్డులు ఏర్పాటు చేసి సెంటు ప్రభుత్వ భూమి కూడా ఆక్రమణకు గురి కాకుండా చూడాలని దిశానిర్దేశం చేసినట్లు తెలిసింది.

కబ్జాకు కాదేదీ అనర్హం.. శ్రీశైల మండలం సుండిపెంట గ్రామంలో ప్రభుత్వ భూములకు రక్షణ లేకుండా పోయింది శ్రీశైల దేవస్థానం ఆనుకుని ఉన్న సుండిపెంట మారుమూల ప్రాంతంలోనూ వంద గజాల స్థలం రూ.20లక్షల నుంచి రూ.కోట్లలో ధర పలుకుతున్నది. రేట్లు ఆకాశన్నంటడంతో అక్రమార్కుల కన్ను ప్రభుత్వ భూములపై పడింది. కబ్జాకు కాదేదీ అనర్హం అన్నట్లు.. ప్రభుత్వ పొరంబోకు, అటవీ.. భూముల్లో కబ్జా కాండను సాగిస్తున్నారు. అధికారుల ఉదాసీనత కారణంగా ఇప్పటికే రూ.కోట్ల విలువైన ఎన్నో ప్రభుత్వ ఖాళీ స్థలాలు ప్రభుత్వ గృహాలు రాజకీయ నాయకుల ఆక్రమణదారుల చెరలో చిక్కుకుంటున్నాయి సుండుపెంట గ్రామంలో వివిధ ప్రాంతాల్లోనూ ఇదే బాగోతం. చాలా చోట్ల వీటి వెనుక కొంతమంది ప్రజాప్రతినిధులు ఉన్నారు. కొన్ని చోట్ల మండల అధికారుల అండదండలతో భూ దందా నిర్విఘ్నంగా కొనసాగుతున్నది. గతంలో ఇచ్చిన రాజకీయ పార్టీ నాయకులు వాళ్ల రాజకీయ లబ్దికోసం ఇందిరమ్మ పొజిషన్ సబ్ టికెట్లు, టిడిపి , వైయస్సార్సీపి, పట్టాలు మరియు ఇరిగేషన్ అలాట్మెంట్లు ఉంటే చాలు అడ్డదారిన విద్యుత్తు మీటర్లు, ఇంటి నంబర్లు తెచ్చుకుని రూ.కోట్ల విలువైన ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తున్నారు. ఈ భూముల్లో రాత్రికి రాత్రే నిర్మాణాలు వెలుస్తున్నాయి. లే అవుట్లకు ఆనుకుని ఉన్న ప్రభుత్వ భూములను సైతం చెర పడుతున్నారు. బడా నేతలతో పాటు కొందరు ప్రజాప్రతినిధులు సైతం విలువైన ప్రభుత్వ భూముల్లో తాత్కాలిక నిర్మాణాలు చేపట్టి రూ.కోట్ల విలువజేసే భూములను సొంతం చేసుకున్నారని వచ్చిన ఆరోపణల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని సమాచారం.? రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా అధికారులు తాజాగ తీసుకున్న ఈ నిర్ణయం అక్రమార్కుల్లో గుబులు రేపుతున్నది ఏది ఏమైనా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ మండల అధికారులు భూ కబ్జాలు అక్రమణాలపై వెంటనే చర్యలు తీసుకొని వారిపై కఠిన చర్యలు తీసుకొని గృహాలను ప్రభుత్వ స్థలాలను స్వాధీనం పరుచుకోవాలని ప్రజా సంఘాల నాయకులు మరియు స్థానిక ప్రజలు కోరుతున్నారు

హిందూ అంటే మతం కాదు జీవన విధానం గోసేవ వరల్డ్.

శ్రీశైలం ఉష శ్రీ మే: 26: దత్త క్షేత్రమైన గాను గాపూర్ కర్ణాటకలో గోసేవ వరల్డ్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన ప్రసాద వితరణ జరిగింది ఈ సందర్భంగా గోసేవ వరల్డ్ వ్యవస్థాపకులు విష్ణు మాట్లాడుతూ.. హిందూ అంటే మతం కాదు జీవన విధానమని ప్రకృతి మరియు సమాజంతో సమతుల్యంగా జీవించడం అంతరంగ భక్తితో ఉండటం నదులను గోసంతతిని చేట్లను కాపాడుకునే విధంగా చేసే మహోన్నతమైన సేవ ధర్మం కోసం నిలబడటం, వివిధ రూపాల్లో కొలిచే దేవుళ్ళందరూ ఒక్కరేనని గ్రహించివాళ్లే అసలైన హిందువులని పేర్కొన్నారు. రాబోయే తరానికి మంచి జీవన విధానాన్ని అందించటానికి తల్లుదండ్రులు,అన్ని సంస్థలు, స్వామీజీలు పీఠాధిపతులు కృషి చేయాలని కోరారు హిందూ అనే పదానికి అర్థమంతమైన నిర్వచనంతో గోసేవ వరల్డ్ తరుపున భారత ప్రధానికి మరియు రాష్ట్రపతికి లేఖ రాస్తున్నట్లు విష్ణు తెలిపారు అన్న ప్రసాద వితరణలో పాల్గొన్న భక్తులకు సహకరించినవారికి కృతజ్ఞతలు చెబుతూ సభ్యులు సురేష్, శ్రీ చరణ్,సతీష్ ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు

మహానాడుకు ముస్తాబైన పుల్లల చెరువు

- వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన పుల్లల చెరువు మండల కన్వీనర్ పోట్ల గోవిందు
- ప్రతి గ్రామం నుండి తరలిరావాలని పిలుపు

పుల్లల చెరువు (ఉష శ్రీ) మే -26 తెలుగుజాతి ఆత్మగౌరవ ప్రతీక, స్వర్గీయ నందమూరి తారకరామారావు ఉన్నత ఆశయాల సాధనే ధ్యేయంగా... పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు 'స్వర్ణాంధ్ర విజన్ 2047' స్వప్నాన్ని సాకారం చేస్తూ యర్రగొండపాలెం నియోజక వర్గ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు దిశగా నేడు మరియు రేపు అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగబోయే మహానాడుకు పుల్లల చెరువు మండలంలోని ముటుకుల , పిడికిటివాణి పల్లె సర్వసన్నద్ధమైంది. పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేష్ నేతృత్వంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పర్యవేక్షణలో జరగనున్న ఈ మహానాడు పండుగ ఏర్పాట్ల జరుగుతున్నాయి మండల వ్యాప్తంగా పసుపు జెండాలు, ప్రచార పటాలు, తోరణాలతో మహానాడు ప్రాంగణాలను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశామని, తరలివచ్చే కార్యకర్తలకు, అభిమానులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులతో పాటు ప్రత్యేక భోజన సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పుల్లల చెరువు మండల కన్వీనర్ పోట్ల గోవిందు మాట్లాడుతూ... నాడు అన్నగారు వేసిన బలమైన పునాది, నేడు చంద్రబాబు నాయుడు చూపిస్తున్న ప్రగతి బాట, రేపటి తరం భవిష్యత్తు కోసం లోకేష్ బాబు పడుతున్న తపనను గుండెల్లో నింపుకుని పుల్లల చెరువు మండల పరిధిలోని ప్రతి గ్రామం, ప్రతి వార్డు నుండి పసుపు సైన్యం భారీ ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. సమస్యల అధిగమనానికి సాంకేతికతను జోడించి అంతర్జాలం ద్వారా నిర్వహిస్తున్న ఈ మహానాడు కోసం మండల పరిధిలో మొత్తం 2 క్లస్టర్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన వివరించారు. ఈ మహానాడు వేదికగా ఏర్పాటు చేసిన క్లస్టర్లలో పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయి అంశాలపై విస్తృతంగా చర్చించి తీర్మానాలను ఆమోదిస్తారని, ఆ తీర్మానాలను రాష్ట్ర పార్టీ దృష్టికి తీసుకువెళతారని తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర, జాతీయ పార్టీ నాయకత్వం చేసే దిశా నిర్దేశక ప్రసంగాలను స్పష్టంగా వీక్షించేందుకు ఆయా క్లస్టర్ల మహానాడు వేదికల వద్ద భారీ తెరలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుత తీవ్ర వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని హాజరయ్యే కార్యకర్తలకు, అభిమానులకు తాగునీరు, చల్లదనం, నివాస వసతి వంటి ఏర్పాట్లలో ప్రత్యేక శ్రద్ధ ఉంటుందన్నారు. మహానాడు జరిగే వేదికల వద్ద రక్షక భటుల పకడ్బందీ బందోబస్తు ఏర్పాటు చేయాలని, ఎక్కడా వాహనాల రాకపోకలకు ఇబ్బందులు

తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వీటితో పాటు అత్యవసర సేవల కోసం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రతి వేదిక వద్ద ప్రత్యేక వైద్య శిబిరాలను, అత్యవసర చికిత్స వాహన సౌకర్యాన్ని అందుబాటులో ఉంచాలని అధికారులకు లిఖిత పూర్వకంగా రాసివ్వటం జరిగింది.. ఈ చారిత్రాత్మక పసుపు పండుగలో తెలుగుదేశం పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు అందరూ పెద్ద ఎత్తున భాగస్వాములై విజయవంతం చేయాలని, క్రమశిక్షణతో కూడిన పసుపు సైన్యం సత్తాను ప్రపంచానికి చాటిచెప్పాలని పుల్లల చెరువు మండల కన్వీనర్ పోట్ల గోవిందు హృదయపూర్వకంగా పిలుపునిచ్చారు

గడ్డి లారీని ఢీకొని ట్రావెల్ బస్సు... నలుగురికి తీవ్ర గాయాలు

త్రిపురాంతకం ఉష శ్రీ మే 26:- మార్కాపురం జిల్లా త్రిపురాంతకం మండలం వెల్లంపల్లి బస్టాండ్ వద్ద ముందు ఉన్న గడ్డి లారీని ఢీకొనగ ట్రావెల్ బస్సులో ఉన్న నలుగురికి తీవ్ర గాయాలు వివరాల్లోకెళ్తే అనకాపల్లి జిల్లా ధర్మవరం మండలం ఎలమంచిలి గ్రామానికి చెందిన పలువురు యాత్రికులు శ్రీశైలం తీర్థయాత్రల నిమిత్తం శ్రీశైలం వెళుతుండగా మార్గమధ్యంలో వెల్లంపల్లి బస్టాండ్ వద్ద లారీ ట్రావెలర్ ఢీకొని ట్రావెల్ బస్సులో ప్రయాణిస్తున్న ఆలపాటి జనార్ధన్ 17 సం/లు, తలకు తీవ్ర గాయాలు, బి .రాంబాబు 32 సం/లు ఎడమ కాలుకు, డి. దొరయ్యకు 60 సం/లు తలకు, బి శ్రీను 42 సం/లు పెదవులకు తీవ్ర గాయాలు అయ్యాయి. 108 కాల్ అందిన వెంటనే 108 అంబులెన్స్ సిబ్బంది ప్రమాద స్థలికి చేరుకుని ప్రథమచికిత్స నిర్వహించి దగ్గర్లోని ఎర్రగొండపాలెం ప్రభుత్వ ఆసుపత్రికి చేర్చడం జరిగింది. ఇందులో 108 సిబ్బంది ఈఏంటి వెన్న గాలి రెడ్డి, పైలెట్ దూపాటి శ్రీను కలరు. 108 సిబ్బందికి 108 సర్వీసు మెచ్చుకుంటూ ప్రయాణికుల బంధువులు వారి గ్రామం వారు అభినందనలు తెలిపారు.

నిర్లక్ష్యం వీడి సమస్యలపై దృష్టి పెట్టండి : జిల్లా కలెక్టర్

మార్కాపురం ఉష శ్రీ మే25 :- జిల్లాలోని అన్ని శాఖల అధికారులు నిర్లక్ష్యం వీడి సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆమె ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీలను సకాలంలో పరిష్కరించి వారికి తగిన న్యాయం చేయాలన్నారు. కొంతమంది అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేయకపోవడంతో పాటు నోటీసులు ఇవ్వకుండా ఎండార్స్మెంట్ ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని మండిపడ్డారు. అన్ని శాఖల జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు వారి పరిధి లో సమస్యల పరిష్కారం ఏ విధంగా ఉందో సరి చూసుకోవాలన్నారు. పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో మొత్తం 163 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. వీటిలో రెవెన్యూ కు సంబంధించి 83, ఇతర సమస్యలపై 80 అర్జీలు వచ్చినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, డిఆర్ఓ వెంకట శివరామిరెడ్డి, మార్కాపురం కనిగిరి ఆర్డీవోలు ప్రభాకర్, అజయ్ కుమార్, హౌసింగ్ పీడీ మోహన్ రావు, జిల్లా రవాణా శాఖ అధికారి రాంబాబు, మున్సిపల్ కమిషనర్ నారాయణరావు, మైక్రో ఇరిగేషన్ పీడీ జెన్నెమ్మ, అన్ని మండలాల తహసీల్దార్ లు పాల్గొన్నారు.

మహనాడు కార్యక్రమ స్థలాలను పరిశీలించిన టిడిపి ఇంచార్జి ఏరీక్షన్ బాబు.

త్రిపురాంతకం ,ఉష శ్రీ మే 25 :- ఈ నెల 27,28 వ తేదీ లలో జరిగే డిజిటల్ మహనాడు కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని ఎర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇంచార్జి గూడూరి.ఏరీక్షన్ బాబు అన్నారు.త్రిపురాంతకం మండలం క్లస్టర్ 7 పరిధి లోని ఆర్యవైశ సత్రం లో మహానాడు లొకేషన్ ను పరిశీలించారు. త్రిపురాంతకం మండలం క్లస్టర్ 6 పరిధిలోని అన్నసముద్రం మెట్ట వద్ద మహానాడు లొకేషన్ ను పరిశీలన చేశారు ఏర్పాటు చేయనున్న మహానాడు వేదిక లను టీడీపీ ఇంచార్జి ఏరీక్షన్ బాబు సోమవారం పరిశీలించారు.ఈ సందర్భముగా మండల,గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలతో కలిసి కార్యక్రమాన్ని అన్ని సౌకర్యాలు,ఏర్పాట్లపై సమీక్షించారు. డిజిటల్ మహానాడు ను విజయవంతం చేయాలని నాయకులు,కార్యకర్త లకు ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యమంలో టిడిపి నాయకులు మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మోటకట్ల శ్రీనివాసరెడ్డి మాజీ ఎంపిపి నిడిగంటి జయప్రకాష్ అలియాస్ జెపి ,మండల పార్టీ అధ్యక్షుడు వలరాజు ,ఆల్లూర రెడ్డి ,ఆళ్ళ నాసర్ రెడ్డి ,టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అలరించిన హరికథా మరియు సంగీత కార్యక్రమం.

కర్నూలు ఉష శ్రీ మే 26:- సంజామల మండలం, పేరుసోముల గ్రామంలో వెలసిన సుప్రసిద్ధ శ్రీ విష్ణుకంటి క్షేత్రం 16వ వార్షికోత్సవాలలో భాగంగా రెండవరోజు తిరుమల తిరుపతి దేవస్థానములు అన్నమాచార్య ప్రాజెక్ట్ కళాకారులు వై. రమేశ్ బాగవతార్ చే హరికథా, పి. వి. రమణమూర్తిచే సంగీత కార్యక్రమం నిర్వహించారు. సహకార వాయిద్యాలుగా యం. బాలస్వామి కీబోర్డు, పి. ఆనంద్ బాబు తబలా సహకారం అందించారు. అంతకుముందు ఇస్కాన్ ధర్మ ప్రచారకులు శ్రీనిత్యతృప్తదాస్ స్వామిచే భగవద్గీత ప్రవచనం, నంద్యాల భక్తబృందంచే విష్ణు సహస్రనామ పారాయణం, అన్నకూటోత్సవం తదితర కార్యక్రమాలు పీఠాధిపతి శ్రీ రామ్మోహన్ స్వామి ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డితో పాటు స్వామివారి శిష్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదులపై సత్వర న్యాయం అందించే లక్ష్యంగా మీ కోసం కార్యక్రమం నిర్వహించిన మార్కాపురం జిల్లా పోలీసులు

మార్కాపురం జిల్లాఉష శ్రీ మే 25 :- జిల్లా ప్రజల నుంచి వచ్చే వివిధ రకాల ఫిర్యాదులకు తక్షణ పరిష్కారం అందించాలనే లక్ష్యంగా మార్కాపురం జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్., గారి ఆదేశాల మేరకు మార్కాపురం డిఎస్పీ యు.నాగరాజు మరియు పోలీస్ అధికారులు సోమవారం ఒంగోలు, జిల్లా పోలీస్ కార్యాలయంలో "మీకోసం" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు తమ సమస్యలకు సంబంధించిన వ్రాతపూర్వక వినతిపత్రాలను పోలీస్ అధికారులకు అందించి, సమస్యలను వివరించారు. అనంతరం పోలీస్ అధికారులు వారితో ముఖాముఖిగా మాట్లాడి, ఫిర్యాదుల పూర్తి వివరాలను తెలుసుకొని, చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. అదేవిధంగా అందిన ఫిర్యాదుల వివరాలను సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు తెలియజేసి, త్వరితగతిన చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం అందించేలా చూడాలన్నారు. అలాగే జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని ప్రజలు తమ ఫిర్యాదులను సమీపంలోని పోలీస్ స్టేషన్లు, సర్కిల్ కార్యాలయాలు, సబ్-డివిజన్ కార్యాలయాల్లో కూడా అందజేయ వచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా సివిల్, భూ, ఆర్థిక తగాదాలు, చీటింగ్, అత్తరింటి వేదింపులు తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో త్రిపురాంతకం సీఐ అస్సన్, కె.కె.మిట్ల ఎస్సై శ్రీకాంత్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

డిప్యూటీ కలెక్టర్ గా పిన్నిక మధు కు పదోన్నతి

మార్కాపురం ఉష శ్రీ మే 26 :- ఒంగోలు తహసీల్దార్ గా పనిచేస్తున్న పిన్నిక మధు సుధన్ కు డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి లభించింది.ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ రెవిన్యూ శాఖ నుండి అధికారికంగా ఉత్తర్వులు వెలువడ్డాయి.ఈయన గతంలో కొమరోలు, పెద్దారవీడు,బల్లికురవ, సంతనూతలపాడు,చీమకుర్తి మండలాల్లో తహసీల్దార్ గా పనిచేశారు.ప్రస్తుతం జిల్లా కేంద్రమైన ఒంగోలు తహసీల్దార్ గా పనిచేస్తున్నారు.ఈయన పనిచేసిన అన్ని ప్రాంతాల్లో రెవిన్యూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజల్లో మంచి గుర్తింపు పొందారు.ఈయనకు గతంలో రెండు పర్యాయాలు డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి లభించినప్పటికీ, దాన్ని సున్నితంగా తిరస్కరించి తహసీల్దార్ గానే కొనసాగుతుండడం విశేషం.తిరిగి ప్రస్తుతం మూడవసారి పదోన్నతి లభించడంతో డిప్యూటీ కలెక్టర్ గా జాయిన్ కానున్నారు.విధినిర్వహణలో సమర్ధవంతంగా బాధ్యతలను నిర్వర్తించిన సందర్భంగా ఈయన ప్రభుత్వ ఉన్నతాధికారుల నుండి పలు సార్లు ప్రశంసలను అందుకున్నారు.ఈయన బిసి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న పి ఎల్ పి. యాదవ్ కు సోదరుడన్న విషయం అందరికి తెలిసిందే.

భవన కార్మికుల ముసుగులో దొంగతనాలు

మార్కాపురం ఉష శ్రీ మే 26 :- మార్కాపురం జిల్లా గిద్దలూరు నియోజకవర్గం అర్ధవీడు మండలం పోలీసులు ముగ్గురు వ్యక్తులను దొంగతనం కేసులో అదుపులోకి తీసుకున్నారు.వీరు భవన నిర్మాణ కార్మికులుగా పని చేస్తామని నమ్మించి దొంగతనానికి పాల్పడ్డారు. మంగళవారం కంభం సర్కిల్ పోలీస్ స్టేషన్ లో మార్కాపురం డిఎస్పి యు నాగరాజు వివరాలు వెల్లడించారు. ఈనెల 10వ తేదీన అర్ధవీడు మండలం గన్నేపల్లి గ్రామాల్లో సురేష్ ఇంట్లో జరిగిన దొంగతనం కేసులో వీరిని అరెస్టు చేశామని, మీరు నుండి ండి 120 గ్రాముల బంగారం 50 వేల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నామని డిఎస్పి తెలిపారు. పకడ్బందీగా కొన్ని రోజుల్లోనే కేసులు ఛేదించిన పోలీసులను డిఎస్పి అభినందించారు. మరియు వారికి రివార్డులు అందించారు.....

శ్రీశైలం మల్లన్న ఉభయ దేవాలయాల హుండీల లెక్కింపు

శ్రీశైల దేవస్థానం ఉష శ్రీ మే:26: శ్రీశైలంలో మంగళవారం పూట షాక్ సాయిజరిగిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ. 5,28,37,281/- లు నగదు రాబడిగా లభించింది. కాగా ఈ హుండీల రాబడిని భక్తులు గత 33 రోజులలో (23.04.2026 నుండి 25.05.2026 వరకు) సమర్పించడం జరిగింది. అలాగే ఈ హుండీలో 96 గ్రాముల 500 మిల్లీగ్రాముల బంగారు, 3 కేజీల 780 గ్రాముల వెండి లభించాయి అదేవిధంగా 321 - యుఎస్ఏ డాలర్లు, 20 -- యు.ఏ.ఇ దిర్హమ్స్, 2- సింగపూర్ డాలర్లు, 25 -- ఇంగ్లాండు పౌండ్స్ , 14-- మలేషియా రింగిట్స్ , 35-- ఆస్ట్రేలియా డాలర్లు, 1 -- కువైట్ దీనార్,105 -- కెనడా డాలర్లు, 200 -- ఓమన్ బైసాలు, 5 -- కత్తారు రియాల్స్ మొదలైనవి ఈ హుండీల లెక్కింపులో లభించాయి పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది. ఈ హుండీల లెక్కింపును కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు పర్యవేక్షించారు. హుండీల లెక్కింపులో ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీమతి కె. కాంతివర్ధిని కూడా పాల్గొన్నారు. అదేవిధంగా పలువిభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, దేవస్థానం సిబ్బంది శివసేవకులు పాల్గొన్నారు

PRINTED, PUBLISHED, OWNED BY ILIPILLA MOHAN, D.NO: 6-11-2, KILARI APPALASWAMI STREET, NAGA LAKSHMI NILYAM, ANJANEYAVAGUSENTAR, VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH- 520001, PRINTED AT GANTYADA APPA RAO D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH-523001 P.H: 92950 03377,EMAIL: ushasri2025@gmail.com,RNI NO: APTEL/25/A4894,EDITOR: ILLIPILLA MOHAN